అక్షర విజేత
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITOR
7702866885
9059324231
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com, epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :68 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ 11 గురువారం డిసెంబర్2025

# స్టార్టప్‌లకు రూ.1000 కోట్లు...



తెలంగాణలోని స్టార్టప్‌లకు రాష్ట్ర ప్రభుత్వం భారీ ప్రోత్సాహాన్ని ప్రకటించింది. స్టార్టప్‌ల అభివృద్ధి కోసం రూ.1,000 కోట్లతో ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ నిధిని సద్వినియోగం చేసుకొని, భవిష్యత్తులో గూగుల్ వంటి పెద్ద సంస్థలుగా ఎదగాలని ఆయన స్టార్టప్‌లకు పిలుపునిచ్చారు.

బుధవారం హైదరాబాద్‌లోని టీ-హబ్‌లో ఏర్పాటు చేసిన 'గూగుల్ ఫర్ స్టార్టప్' హబ్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో స్టార్టప్‌ల వృద్ధికి అనువైన వాతావరణాన్ని కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. "1998లో ఇద్దరు స్నేహితులు కాలిఫోర్నియాలోని ఓ గ్యారేజ్‌లో ప్రారంభించిన స్టార్టప్, ఈరోజు ప్రపంచ దిగ్గజం గూగుల్‌గా నిలిచింది. అదే స్ఫూర్తితో మన స్టార్టప్‌లు కూడా ఎదగాలి" అని ఆయన అన్నారు.

ప్రొడక్ట్ ఆధారిత, వినూత్నమైన స్టార్టప్‌లపై యువత దృష్టి సారించాలని సీఎం సూచించారు. గూగుల్, యాపిల్, అమెజాన్ వంటి సంస్థలు 20 ఏళ్ల క్రితం చిన్న స్టార్టప్‌లుగా మొదలై ఇప్పుడు బిలియన్ డాలర్ల కంపెనీలుగా మారాయని గుర్తుచేశారు. "హైదరాబాద్ కేవలం స్టార్టప్ హబ్‌గా మిగిలిపోకూడదు. ఇక్కడి నుంచి కనీసం 100 స్టార్టప్‌లు యూనికార్న్ కంపెనీలుగా ఎదగాలని ఆశిస్తున్నాం" అని రేవంత్ రెడ్డి తెలిపారు.

2034 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే లక్ష్యంలో స్టార్టప్‌లు కీలక పాత్ర పోషించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ఈ హబ్ ఏర్పాటుతో రాష్ట్రంలో ఆవిష్కరణల వాతావరణం మరింత బలపడుతుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం, గూగుల్ సంయుక్తంగా ఏఐ ఆధారిత స్టార్టప్‌లకు ప్రోత్సాహం, ప్రతిభను వెలికితీయడం, అంతర్జాతీయ మార్కెట్లకు అనుసంధానం చేయడం వంటి అంశాలపై పనిచేయనున్నాయి

## తెలంగాణలో తొలి విడత పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం




## రాష్ట్రంలో హత్యలు మళ్లీ మొదలయ్యాయి: - జగదీశ్ రెడ్డి

-కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే హత్యలు ప్రారంభమయ్యాయన్న జగదీశ్ రెడ్డి
-సూర్యాపేటలో హత్యకు గురైన మల్లయ్య కుటుంబానికి పరామర్శ
-మల్లయ్య కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని హామీ



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మళ్లీ హత్యల సంస్కృతి మొదలైందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీశ్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. పోలీసుల నిర్లక్ష్యం కారణంగానే ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయని ఆయన మండిపడ్డారు. సూర్యాపేటలో హత్యకు గురైన మల్లయ్య భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

ఆరు నెలల క్రితం కూడా కాంగ్రెస్ పార్టీ అంతర్గత కలహాలతో ఓ హత్య జరిగిందని, పోలీసుల నిర్లక్ష్యంపై తాను అప్పుడే హెచ్చరించానని జగదీశ్ రెడ్డి గుర్తుచేశారు. అయినా వారి వైఖరిలో మార్పు రాకపోవడం వల్లే ఇప్పుడు మరో హత్య జరిగిందని విమర్శించారు. గతంలో ఈ గడ్డపై కాంగ్రెస్ నేతలు హత్యలు చేసేవారని, తాము పదేళ్ల పాలనలో ఆ సంస్కృతిని రూపుమాపితే, కాంగ్రెస్ మళ్లీ దానిని తిరిగి తీసుకొచ్చిందని ఆరోపించారు.హత్యకు గురైన మల్లయ్య కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించేందుకు కేటీఆర్ రావాలనుకున్నారని, అయితే పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఉద్రిక్తతలు పెరగకూడదనే ఉద్దేశంతో ఆయన పర్యటనను వాయిదా వేసుకోవాలని తామే కోరినట్లు తెలిపారు.

## అధికారులూ.. ఆలోచనా విధానం మార్చుకోండి



ప్రభుత్వ అధికారులు ప్రతికూల ఆలోచనలను వీడి, సానుకూల దృక్పథంతో పనిచేయాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. కేవలం పని, ఫలితమే కాకుండా ప్రజలతో వ్యవహరించే శైలి కూడా ముఖ్యమని ఆయన హితవు పలికారు. బుధవారం అమరావతిలో శాఖాధిపతులు (హెచ్ఓడీలు), కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఆయన దిశానిర్దేశం చేశారు.ప్రభుత్వం ఏదైనా ఆదేశం జారీ చేసినప్పుడు కొందరు అధికారులు దానిని ఎలా అమలు చేయకూడదు అనే కోణంలో ఆలోచిస్తున్నారని, ఈ పద్ధతి మారాలని చంద్రబాబు అన్నారు. "ప్రభుత్వంలో ఏ స్థాయి అధికారి అయినా పాజిటివ్ ఆలోచనలతో పనిచేయాలి. అప్పుడే మంచి ఫలితాలు వస్తాయి.

ప్రజల సమస్యలపై సానుకూలంగా స్పందించే విధానాన్ని అలవర్చుకోవాలి" అని ఆయన సూచించారు.ముఖ్యంగా దేవాదాయ, రెవెన్యూ శాఖల్లో ఇంకా చాలా మార్పులు రావాల్సి ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చాక తిరుమలలో తెచ్చిన మార్పులు, దేవాదాయ శాఖ పరిధిలోని ప్రతి ఆలయంలోనూ కనిపించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ సేవలను మరింత వేగవంతం చేసేందుకు, జనవరి 15వ తేదీ నాటికి అన్ని శాఖల సేవలను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తీసుకురావాలని డెడ్‌లైన్ విధించారు.రాబోయే మూడు నెలల్లో అన్ని విభాగాలు ప్రజల్లో 80 శాతానికి పైగా సంతృప్తి స్థాయిని సాధించాలని లక్ష్యంగా నిర్దేశించారు. "ప్రజలు సంతృప్తిగా లేకపోతే మనం బంగారం ఇచ్చినా ప్రయోజనం ఉండదు. మంత్రులు, అధికారులు కలిసికట్టుగా పనిచేస్తే మూడు నెలల్లోనే విప్లవాత్మక మార్పులు తీసుకురావచ్చు" అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

## రాణిగంజ్ ఆర్టీసీ డిపో లో 65 ఎలక్ట్రిక్ బస్సుల ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

-హైదరాబాద్ నగరంలో 373 కొత్త కాలని రూట్లకు బుధవారం నుండి ఆర్టీసీ బస్సులు ప్రారంభం
- దాదాపు 7 లక్షల మందికి మెరుగుపడనున్న ప్రజా రవాణా
- రాజధాని నుండి గ్రామాల వరకు ఆర్టీసీ నీ మరింత విస్తరిస్తాం-ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తున్నాం
- ఎలక్ట్రిక్ బస్సుల ప్రారంభోత్సవంలో మంత్రి పొన్నం ప్రభాకర్

అక్షరవిజేత, హైదరాబాద్ బ్యూరో:
హైదరాబాద్ నగరంలో కాలుష్యాన్ని తగ్గించడానికి ఎలక్ట్రిక్ బస్సుల వినియోగాన్ని తెలంగాణ ఆర్టీసీ మరింత విస్తృతం చేస్తుంది. అందులో భాగంగా నగరంలో రాణిగంజ్ డిపో వేదికగా 65 ఎలక్ట్రిక్ బస్సులను రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. హైదరాబాద్ లోనే 2800 ఎలక్ట్రిక్ బస్సులు నడిపించాలని లక్ష్యంగా పెట్టుకున్నా ఆర్టీసీ దశల వారీగా బస్సులు ప్రవేశపెట్టనుంది. ప్రస్తుతం టిజి ఎస్ ఆర్ టిసి, మొత్తం తెలంగాణ రాష్ట్రంలో 810 ఇవి, బస్సులను నడుపుతోంది. వీటిలో 300 బస్సులు హైదరాబాద్ మరియు సికింద్రాబాద్ నగరాల్లో తిరుగుతున్నాయి.65 %జు%-మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల

2




ప్రవేశంతో పాటు, జనవరి చివరి నాటికి మరో 175 %జుఎ% బస్సులు అందనున్నాయి. దీంతో నగరంలో మొత్తం 540 ఈవి బస్సులు అందుబాటులోకి వస్తాయి. ఒక వైపు ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభించుకుంటూనే అంతే వేగంతో వాటి మౌలిక సదుపాయాలు ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు జరుగుతుంది.ఈ 65 ఎలక్ట్రిక్ బస్సులు ప్రజల సౌలభ్యం కోసం.సికింద్రాబాద్-కొండాపూర్-14 బస్సులు,సికింద్రాబాద్-ఇస్నాపూర్-25 బస్సులు,సికింద్రాబాద్- బోరబండ- 8 బస్సులు,సికింద్రాబాద్- రామాయంపేట 6 బస్సులు, సికింద్రాబాద్-గచ్చిబౌలి- 8 బస్సులు,సికింద్రాబాద్- మీయాపూర్ రోడ్డు- 4 బస్సులు నడవనున్నాయి.

## గ్లోబల్ సమ్మిట్ అట్టర్ ఫ్లాప్: హరీశ్ రావు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ అట్టర్ ఫ్లాప్ అయిందని, కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వృథా చేశారని ఆరోపించారు. ప్రభుత్వం విడుదల చేసిన విజన్ డాక్యుమెంట్‌లో ఎలాంటి విజన్ గానీ, దాన్ని చేరుకునే మిషన్ గానీ లేవని, అది 'విజన్‌లెస్' డాక్యుమెంట్ అని ఎద్దేవా చేశారు.

"క్యూర్, ప్యూర్, రేర్ అంటున్న రేవంత్ రెడ్డి.. తెలంగాణను కొల్లగొడుతున్న చోర్" అంటూ హరీశ్ రావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గ్లోబల్ సమ్మిట్‌లో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందాల (ఎంఓయూ) వెనుక చీకటి ఒప్పందాలు జరిగాయని ఆయన ఆరోపించారు. అంకెల గారడీ తప్ప ప్రజలకు ఉపయోగపడే పనులు ఏవీ జరగడం లేదని విమర్శించారు.గడిచిన రెండేళ్లలో సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనలు, సమ్మిట్‌ల ద్వారా రాష్ట్రానికి ఎన్ని కోట్ల పెట్టుబడులు వచ్చాయి? వాటిలో ఎన్ని కంపెనీలు క్షేత్రస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభించాయి? ఎంతమంది యువతకు ఉద్యోగాలు లభించాయి? అనే వివరాలతో దమ్ముంటే శ్వేతపత్రం విడుదల చేయాలని ప్రభుత్వానికి సవాల్ విసిరారు.

కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధిని ఇదే గ్లోబల్ సమ్మిట్ వేదికగా బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్, ఆర్‌బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు ప్రశంసించారని హరీశ్ రావు గుర్తుచేశారు. వారి ప్రశంసలే ప్రస్తుత ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటివని ఆయన వ్యాఖ్యానించారు.



# రాణిగంజ్ ఆర్టీసీ డిపో లో 65 ఎలక్ట్రిక్ బస్సుల ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

ఎలక్ట్రిక్ బస్సులు ప్రవేశపెట్టడంలో తెలంగాణ రాష్ట్రానికి దేశానికి ఆదర్శంగా నిలుస్తోంది. పర్యావరణ నిర్వహణ, కార్యాచరణ సామర్థ్యం మరియు ఆధునిక ప్రజా రవాణాలో కార్పొరేషన్ ప్రమాణాలను నిర్దేశిస్తోంది. ఈ కొత్త ఎలక్ట్రిక్ బస్సులు ఆధునిక ప్రయాణీకుల సౌకర్యాలతో, రియల్ టైమ్‌లో అమర్చబడి ఉంటాయి. ట్రాకింగ్, విశాలమైన సీటింగ్ మరియు మెరుగైన యాక్సెసిబిలిటీ ఫీచర్లు, మెరుగైన ప్రయాణ అనుభవాన్ని నిర్ధారిస్తాయి. రాణిగంజ్ డిపోలో ప్రారంభోత్సవం కేవలం కొత్త వాహనాల చేరికను మాత్రమే కాకుండా, తెలంగాణ పౌరుల పరిశుభ్రమైన భవిష్యత్తు వైపు అడుగును సూచిస్తుంది. ఈ అదనపు 65 ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టడం వలన నగరంలో శబ్ద స్థాయిలను తగ్గించడం,కార్బన్ ఉద్గారాలను గణనీయంగా తగ్గించవచ్చు. అధిక శక్తి సామర్థ్యం కారణంగా సంస్థపై తక్కువ నిర్వహణ ఖర్చులు అవుతాయి. శబ్ద రహిత మరియు సున్నితమైన ప్రయాణంతో ప్రయాణీకుల సౌకర్యాన్ని మెరుగుపరచవచ్చు. ఈ ఎలక్ట్రిక్ బస్సుల్లో రియల్ టైమ్ ట్రాకింగ్ కోసం ఇంటిగ్రేటెడ్ ఐ టి ఎస్ ఇంటెలిజెంట్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్స్, ఉంటుంది. అగ్ని ప్రమాదాల గుర్తింపు మరియు నిరోధక వ్యవస్థ పిడిఎస్ఎస్ ఏర్పాటు చేయడం జరిగింది. 36 సీట్లతో సౌకర్యవంతమైన సీటింగ్ సామర్థ్యం ఉంటుంది. ప్రయాణీకుల సౌకర్యాలైన అనౌన్స్‌మెంట్ సిస్టమ్, రియల్-టైమ్ ట్రాకింగ్, డిజిటల్‌గా ప్రదర్శించబడిన గమ్యస్థాన బోర్డులు, యుఎస్బి ఛార్జింగ్ మరియు వృద్ధులు మరియు వికలాంగుల కోసం మోకాలి, ర్యాంప్‌లు అందుబాటులో ఉన్నాయి.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. రవాణా శాఖ తరుపున ఆర్టీసీ రాణిగంజ్ నుండి 65 బస్సులు ప్రారంభం చేసుకున్నామని తెలిపారు. ఈరోజు నుండి నగరంలో 373 కొత్త కాలని రూట్లకు ఆర్టీసీ బస్సులు నడుపుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. ఇందుకోసం గత 3 నెలలుగా కొత్త రూట్లపై సర్వే జరిగింది.దీని ద్వారా ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో దాదాపు 7 లక్షల మందికి అదనంగా ప్రజా రవాణా సౌకర్యం ఏర్పడిందని పేర్కొన్నారు. హైదరాబాద్ ప్రజలకే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఎక్కడెక్కడ అవసరమున్నాయో స్థానిక ఆర్టీసీ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఐటీ కారిడార్ లో ఐటీ ఉద్యోగులకు అవసరమైన బస్సులు నడిపించడానికి సిద్ధంగా ఉన్నామని సొంత వాహనాలు , క్యాబ్ లకు దూరంగా ఉంచడం వల్ల ట్రాఫిక్ ను తగ్గించవచ్చని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. రాజధాని నుండి గ్రామాల వరకు ఆర్టీసీ మరింత విస్తరిస్తామని పేర్కొన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేస్తున్నామని ,ఉద్యోగ నియామకాలు పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు ద్వారా భర్తీ చేస్తున్నామని వెల్లడించారు. ప్రమాదాలను తగ్గించడానికి రవాణా శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు నిరంతరం తనిఖీలు చేస్తున్నాయని తెలిపారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఈవి పాలసీ స్క్రాప్ పాలసీ తీసుకొచ్చింది. ఆర్టీసీ యాత్రదానం కార్యక్రమాన్ని విస్తృతం చేయాలని సూచించారు. ఇప్పటికే హైదరాబాద్, కరీంనగర్, నిజామాబాద్, నల్గొండ,సూర్యాపేట లలో ఈవీ బస్సులు నడుస్తున్నాయనీ పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహా లక్ష్మి పథకం ప్రారంభం చేసుకొని 2 సంవత్సరాలు పూర్తి చేసుకున్నామని,ప్రభుత్వం ఏర్పడిన 48



గంటల్లోనే ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం ప్రారంభించుకున్నామని ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్, శ్రామిక్ ఇతర సిబ్బంది ఎంతో శ్రమిస్తున్నారని వారందరికీ అభినందనలు తెలియజేశారు. ఇప్పటికీ 251 కోట్ల మంది మహిళలు ఉచితంగా,8500 కోట్ల రూపాయల విలువైన ప్రయాణాన్ని చేశారనీ పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 2 సంవత్సరాల్లో ఇప్పుడున్న 40 శాతం బస్సులు కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఆర్టీసీ లో కొత్తగా డ్రైవర్లు,కండక్టర్ లు, శ్రామిక లు వస్తున్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఆర్టీసీ బస్సులను మహిళను యజమానులను చేసిందనీ కొనియాడారు. ఆర్టీసీ సంస్థ పరిరక్షణ,ఉద్యోగుల సంక్షేమం, ప్రయాణికుల భద్రత అంశాలుగా పని చేస్తుంది. ఆర్టీసీ నూతన బస్ డిపో ల ఏర్పాటు,బస్ స్టేషన్



ల అభివృద్ధి చేసుకుంటున్నామని తెలియజేశారు.

65 ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభం వల్ల నగరంలో ఆర్టీసీ మరింత విస్తృత సేవలు అందిస్తుందని ఎండీ నాగిరెడ్డి తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల్లో 2400 కొత్త బస్సులు వచ్చాయని తెలిపారు. ఒక్కో ఎలక్ట్రిక్ బస్సు ప్రతి రోజు ఒక టన్ను కార్బన్ డై ఆక్సైడ్ తగ్గిస్తుందని నగరంలో ఎలక్ట్రిక్ బస్సుల వినియోగం వల్ల కాలుష్యాన్ని నియంత్రించవచ్చని తెలిపారు.

కార్యక్రమంలో మేయర్ గద్వాల విజయ లక్ష్మీ, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత రెడ్డి, స్థానిక కార్పొరేటర్ సుచరిత రెడ్డి, ఈడి లు ,ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణలో తొలి విడత పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం

తెలంగాణలో (డిసెంబరు 11) జరగనున్న తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో, స్వేచ్ఛగా ఎన్నికలు నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశామని ఆమె వెల్లడించారు.

మొదటి విడతలో భాగంగా 189 మండలాల పరిధిలోని 3,800 గ్రామ పంచాయతీలు, 37,440 వార్డులకు పోలింగ్ జరగనుంది. మొత్తం 56 లక్షల మందికి పైగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందుకోసం 37,562 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమై, ముగిసిన వెంటనే ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపడతారు. ఈ ఎన్నికల్లో 395 గ్రామ పంచాయతీలకు సర్పంచ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సర్పంచ్ పదవుల కోసం 12,960 మంది, వార్డు సభ్యుల కోసం 65,455 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఎన్నికల విధుల్లో లక్ష మందికి పైగా పోలింగ్ సిబ్బంది పాల్గొంటున్నారు. భద్రతా ఏర్పాట్లలో భాగంగా 50 వేల మందికి పైగా పోలీసులను మోహరించినట్లు డీజీపీ బి. శివధర్ రెడ్డి తెలిపారు. 3,000కు పైగా గ్రామ పంచాయతీలలో వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్‌ను పర్యవేక్షించనున్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద కూడా పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశామని ఆయన వివరించారు. ఎన్నికల కోడ్ అమలులో భాగంగా ఇప్పటివరకు రూ. 8.20 కోట్ల విలువైన నగదు, మద్యం, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. కోడ్ ఉల్లంఘనలపై 229 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. సరిహద్దుల్లో 54 చెక్‌పోస్టులు, రాష్ట్రవ్యాప్తంగా 537 ఫ్లయింగ్ స్క్వాడ్‌లు నిరంతరం గస్తీ కాస్తున్నాయి. పోలింగ్ జరిగే మండలాల్లో మద్యం దుకాణాలను మూసివేయాలని ఎక్సైజ్ శాఖ ఆదేశాలు జారీ చేసింది. మొత్తం మూడు దశల్లో (డిసెంబర్ 11, 14, 17) ఈ ఎన్నికలు జరగనున్నాయి.

# రాష్ట్ర ఆదాయం తగ్గి, అప్పులు పెరిగాయి

ఈ మేరకు ఆయన ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఓ సుదీర్ఘ పోస్ట్ చేశారు. ప్రభుత్వం విడుదల చేసే జీఎస్‌డీపీ అంచనా లెక్కలను వండివార్చవచ్చని, కానీ కాగ్ (కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా) ఆడిట్ చేసే రాష్ట్ర ప్రభుత్వ ఖాతాలను మార్చలేరని జగన్ అన్నారు. కాగ్ విడుదల చేసిన ఈ ఆర్థిక సంవత్సరం తొలి అర్ధభాగం లెక్కల ప్రకారం రాష్ట్ర ఆదాయంలో వృద్ధి చాలా తక్కువగా ఉందని, అప్పులు అపూర్వ స్థాయిలో పెరిగాయని, మూలధన వ్యయం దారుణంగా పడిపోయిందని జగన్ వివరించారు. ఆర్థిక వ్యవస్థలో వినియోగం, పెట్టుబడులు తక్కువగా ఉన్నాయని, రెవెన్యూ, ద్రవ్య లోటు ఆందోళనకర స్థాయిలో వున్నాయని పేర్కొన్నారు. విచ్చలవిడి అవినీతి కారణంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాన్ని కొల్లగొడుతున్నారని ఆరోపించారు. ఈ వాస్తవ పరిస్థితిని దాచిపెట్టి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దూసుకుపోతోందని ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని జగన్ మండిపడ్డారు. ఈ సందర్భంగా చంద్రబాబుకు మూడు సూటి ప్రశ్నలు సంధించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ నిజంగానే అభివృద్ధి చెందుతుంటే, ప్రభుత్వం ఎందుకింత ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటోంది?, 2014-19 మధ్య మీ హయాంలో జీఎస్‌డీపీ వృద్ధి బాగుంటే, జాతీయ జీడీపీలో రాష్ట్ర వాటా 2019-24 మధ్య కాలంతో పోలిస్తే ఎందుకు తగ్గింది?, 2014-19 మధ్య మీ పాలనలో ఆర్థిక వ్యవస్థ అద్భుతంగా పనిచేస్తే, తలసరి ఆదాయంలో రాష్ట్ర ర్యాంకు కనీసం ఒక్క స్థానం కూడా ఎందుకు మెరుగుపడలేదు? అని జగన్ ప్రశ్నించారు. ప్రజలందరినీ కొంతకాలం మోసం చేయొచ్చు గానీ, ఎల్లకాలం మోసం చేయలేరన్న అబ్రహం లింకన్ మాటలను చంద్రబాబుకు గుర్తు చేస్తున్నానని జగన్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. తన ఐదేళ్ల పాలనతో పాటు, టీడీపీ ప్రభుత్వ పనితీరుపై వాస్తవాలను బయటపెట్టే స్లైడ్లను కూడా జత చేస్తున్నానని తెలిపారు

# మార్చిలో గూగుల్ డేటా సెంటర్‌కు శంకుస్థాపన చేస్తాం

అమెరికా పర్యటనలో ఉన్న ఆయన శాన్ ఫ్రాన్సిస్కోలోని సిలికాన్ వ్యాలీలో జరిగిన "బే ఏరియా కౌన్సిల్" సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెట్టుబడిదారులను ఉద్దేశించి ప్రసంగించారు. మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. దేశంలోనే యువ రాష్ట్రాలలో ఏపీ ఒకటి. ప్రస్తుతం ఏపీ 180 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను కలిగి ఉంది. భవిష్యత్ లో ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం. 15 శాతం వృద్ధితోనే ఇది సాధ్యమవుతుంది. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు క్లస్టర్ విధానంలో ముందుకు వెళ్తున్నాం. ఇందుకు ఆటోమోటివ్, రెన్యూవబుల్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్, సీబీజీ, ఓట్స్, ఆక్వా, ఏఐ వంటి దాదాపు 20 రంగాలను గుర్తించాం. ఆయా రంగాలను క్లస్టర్ విధానంలో అభివృద్ధి చేస్తాం. ఇందుకు కావాల్సిన ఎకో సిస్టమ్ ను ఏర్పాటుచేస్తాం. కియా గ్లోబల్ ఉత్పత్తిలో 9 శాతం ఏపీ నుంచే వస్తోంది. దేశంలో తయారయ్యే ఏసీల్లో 50 శాతం ఏపీ నుంచే తయారవుతున్నాయి. వచ్చే 24 నెలల్లో దీనిని 70శాతానికి తీసుకెళ్తాం. పునరుత్పాదక శక్తిలో దేశంలోనే టాప్-5లో ఏపీపునరుత్పాదక శక్తిలో దేశంలోనే టాప్-5లో ఏపీ నిలుస్తుంది. ఆయా రంగాల్లో ఏపీ నెం.1 లేదా 2వ స్థానంలో ఉండేలా కృషిచేస్తున్నాం. ఏపీలోనే ఎందుకు పెట్టుబడులు పెట్టాలనే వారికి మూడు కారణాలు చెబుతాను. ఏపీలో అనుభవం, దార్శనికత కలిగిన సమర్థ నాయకత్వం ఉంది. సీఎం చంద్రబాబు అనుభవం కలిగిన నాయకుడు. ఆయనకు సుస్థిర ట్రాక్ రికార్డ్ ఉంది. ఏపీలో ఎన్నికైన ఎమ్మెల్యేల్లో 50 శాతం మంది మొదటిసారి గెలిచినవారు ఉన్నారు. 25 మంది మంత్రుల్లో 17 మంది మొదటిసారి మంత్రులు. రెండో కారణం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్. ఇతర రాష్ట్రాలు ఇవ్వలేని వేగాన్ని నిరంతరంగా మేం అందిస్తాం. ఒక్కసారి మాతో ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత అది మీ ప్రాజెక్ట్ కాదు.. మా ప్రాజెక్ట్. ప్రతి ఎంవోయూను ట్రాక్ చేస్తాం. నిశితంగా పర్యవేక్షిస్తాం. ఒక నిర్దిష్ట స్థాయి కంటే ఎక్కువ పెట్టుబడి ఉంటే ప్రత్యేక వాట్సాప్ గ్రూప్ ద్వారా ఫాలో అప్ చేస్తాం. దాదాపు 30 వాట్సాప్ గ్రూప్ ల్లో నేను ఉన్నాను. మార్చిలో గూగుల్ డేటా సెంటర్ కు శంకుస్థాపనఆదిత్య మిట్టల్ తో నా మొదటి జూమ్ కాల్ నుంచి 16 నెలల్లోనే దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ గ్రౌండ్ బ్రేక్ అవుతోంది. పర్యావరణ అనుమతులు, హియరింగ్స్, భూమి కేటాయింపు, ఆర్ అండ్ ఆర్ అన్నీ పూర్తయ్యాయి. గూగుల్ తో మా సంభాషణ 13 నెలల్లోనే ముగిసింది. వచ్చే ఏడాది మార్చిలో గూగుల్ కు శంకుస్థాపన చేయబోతున్నాం. ఈ నెల 12 వ తేదీన కాగ్నిజెంట్ కు భూమిపూజ చేస్తున్నాం. మూడో కారణం ఏపీలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. ప్రాంతీయ పార్టీ అయినప్పటికీ కేంద్రంలో కీలక పాత్ర పోషిస్తున్నాం. దేశ ఏఐ విప్లవంలో ఆంధ్రప్రదేశ్ ను అగ్రపథాన నిలుపుతాంఏపీలో గూగుల్ పెట్టుబడి ప్రారంభం మాత్రమే. ఇవాళ గూగుల్ లీడర్ షిప్ తో రెండు గంటల పాటు చర్చించాం. ప్రతి కుటుంబంలో ఏఐ నిపుణుడు ఉండాలనేది సీఎం చంద్రబాబు విజన్. విద్య, ఆరోగ్యం.. ఏ రంగమైనా ప్రతి కుటుంబం ఏఐ ఆధారిత యూజ్ కేస్ సృష్టించాలి. ఏపీలో కాన్వర్సేషనల్ ఏఐ ద్వారా స్కిల్ సెన్సెస్ చేపడుతున్నాం. ఏసీ రిపేర్ టెక్నీషియన్ నుంచి ఏఐ ఇంజనీర్ వరకు స్కిల్ అసెస్ చేస్తాం. దేశ ఏఐ విప్లవంలో ఆంధ్రప్రదేశ్ ను అగ్రపథాన నిలపాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని మంత్రి లోకేశ్ చెప్పారు. ఈ సమావేశంలో వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఏఐ డేటా, ఇన్నోవేషన్ హెడ్ ఆండ్రీ దూయెట్, ఫ్యూజన్ ఫండ్ ఇన్వెస్ట్ మెంట్ పార్టనర్ డేవిడ్ గెర్ స్టర్, బెంజిమిన్ లార్సన్(ఇనిషియేటివ్ లీడ్, ఏఐ సిస్టమ్స్ అండ్ సేఫ్టీ, సెంటర్ ఫర్ ఏఐ ఎక్స్ లెన్స్, వరల్డ్ ఎకనమిక్ ఫోరం), పీటర్ లీరో-మునోజ్(ఎస్ వీపీ ఫర్ టెక్ ఇన్నోవేషన్ అండ్ పాలసీ, బే ఏరియా కౌన్సిల్), లూకే కోవాల్స్కి(ఎస్ వీపీ కార్పోరేట్ ఆర్కిటెక్చర్, ఒరాకిల్), మాక్స్ లోబో(సీఈవో, అస్కి మీడియా), విశాల్ మిశ్రా(జనరల్ పార్టనర్, క్లియన్ స్టోన్ వెంచర్స్), సీన్ రాండాల్ఫ్(సీనియర్ డైరెక్టర్, బే ఏరియా కౌన్సిల్ ఎకనమిక్ ఇన్ స్టిట్యూట్), వివేక్ వాద్వా(సీఈవో, వియోనిక్స్ బయోసైన్సెస్), సోంగ్ యూన్(మేనేజింగ్ పార్ట్ నర్, ప్రిన్సిపల్ వెంచర్ పార్టనర్స్) తదితరులు పాల్గొన్నారు

# అనాథ,మానసికదివ్యాంగుల వృద్ధాశ్రమంలో మధిర బ్రహ్మరూప్ పుట్టినరోజు వేడుకలు

కందుకూరు,

ఆకలితో ఉన్నవారి ఆకలి తీరుద్దాం వారి కళ్ళల్లో ఆనందాన్ని చూద్దాం అనే నినాదంతో శ్రీ రామసాయి బాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారి అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా కందుకూరు వాస్తవ్యులు మదిర మధు కుమారుడు బ్రహ్మరూప్ పుట్టిన రోజు సందర్భంగా వారి సహకారంతో ఏర్పేడు పాపానాయుడుపేటలోని లక్ష్మీ నరసింహ అనాథ మానసిక దివ్యాంగుల వృద్ధాశ్రమంలో ఉన్న వారి మధ్య కేక్ కట్ చేసి వారికి రాత్రి భోజనంలి ఏర్పాటు చేయడం జరిగింది.. ఈ సందర్భంగా శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు అధ్యక్షులు సేవా హృదయ డా. రవ్వా శ్రీనివాసులు మాట్లాడుతూ పుట్టినరోజు సందర్భంగా అనాథ మానసిక దివ్యాంగుల వృద్ధాశ్రమంలో ఉన్న వారికి మంచి భోజనం ఏర్పాటు చేయడం ఎంతో పుణ్య ఫలితాలనిస్తుంది అని అన్నారు.

## న్యాయవాది.. స్వర్గీయ అడుసు మల్లి ప్రభాకరరావు చిత్రపటంని బార్ అసోసియేషన్ హాలులో ఆవిష్కరించిన సీనియర్ సివిల్ జడ్జి వెన్నెల..

రేపల్లె.. 10 12 25 సే వా తత్పరుడు

ప్రముఖ సామాజిక సేవా కార్యకర్త రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ గాంధీ గ్రామీణ అభివృద్ధి సంస్థ సిఫార్డు. స్వచ్ఛంద సంస్థల కోఆర్డినేటర్ న్యాయవాది కీర్తిశేషులు అడుసు మల్లి ప్రభాకర్ రావు ఇటీవల మరణించారు.. ఆయన చిత్రపటాన్ని రేపల్లె బార్ అసోసియేషన్ హాల్లో రేపల్లె కోర్టు సీనియర్ సివిల్ జడ్జి ఎస్ పి డి వెన్నెల ఆవిష్కరించారు.... గత 20 సంవత్సరాలుగా న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తూ పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ అకాల మరణం చెందడం బాధాకరమని సీనియర్ సివిల్ జడ్జి వెన్నెల అన్నారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం చిత్రపటాన్ని ఆవిష్కరించారు.. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ గీతాశ్రీ సాయివాణి.. రేపల్లె రెడ్ క్రాస్ బ్రాంచ్ అధ్యక్షులు డాక్టర్ వసంతం వీరరాఘవయ్య బార్ అసోసియేషన్ అధ్యక్షులు జీవీ గిరిధర్.. ప్రధాన కార్యదర్శి యు శ్రీనివాసరావు సీనియర్ న్యాయవాది కేసన రామస్వామి మాజీ అధ్యక్షులు కేవీ గోపాలరావు బార్ అసోసియేషన్ సభ్యులు.. రెడ్ క్రాస్ ప్రతినిధులు సయ్యద్ కరిముల్లా ధూళిపాళ్ల వాసు.. సాంబశివరావు ప్రభాకర్ రావు కుటుంబ సభ్యులు కుమారులు శ్రీకాంత్ ఫణి సాహిత్య. అక్క తుంగల ప్రసన్న ప్రజ్ఞం నాగేశ్వరరావు గరికపాటి వెంకటేశ్వరరావు.... సౌజన్య.. పద్మజ..ప్రభాకర రావు మిత్రులు శ్రేయోభిలాషులు రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు న్యాయవాదులు న్యాయవాద గుమస్తాలు..కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...



# ఉప్పు చెరువు ప్రాంత నివాసులకు న్యాయం చేయాలి

## వారి నివాసాల వద్ద ఉన్న రోడ్డు నిర్మాణాలు చేపట్టాలి -సిపిఐ డిమాండ్

కందుకూరు,

కందుకూరు పట్టణంలోని ఉప్పుచెరువు ప్రాంతంలో నివసిస్తున్న ప్రజల రోడ్డునుఆ ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకొని ఆ ప్రాంత ప్రజలకు రోడ్డు నిర్మాణాలు చేపట్టి వారికి కనీస వసతులను ఏర్పాటు చేయాలని సిపిఐ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు తెలిపారు. బుధవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఉప్పు చెరువు ప్రాంత కాలనీవాసులతో కలిసి సబ్ కలెక్టర్ దామెర హిమ వంశీ కి వింత పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పు చెరువు ప్రాంతంలో దాదాపు 20 సంవత్సరాల నుండి నివాసముంటున్న ప్రజలకు రోడ్డు మార్గం లేకుండా కొందరు ఆక్రమణ చేసి వారికి ఇబ్బందులు కలిగిస్తూ అడ్డుకున్న వారిపై ఆక్రమణదారులు దాడి చేసిన సంఘటన జరిగిందని, అది సరైన పద్ధతి కాదని ఆయన మండిపడ్డారు. ఇరిగేషన్ కు సంబంధించిన ఉప్పు చెరువు పోరంబోకు స్థలాన్ని ఆక్రమించుకొని ప్రైవేటు వ్యక్తులు ఎలా వెంచర్లు వేస్తున్నారని, అక్రమంగా వెంచర్లు వేసి ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమిస్తున్న వారిపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. బహిరంగంగానే స్థలాలు ఆక్రమణలు జరుగుతుంటే మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారని ఆయన మండిపడ్డారు. ధనవంతులకు ఒకలా పేదవారికి ఒకలా మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. మున్సిపల్ అధికారులు సైతం మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అన్ని ఆక్రమణలు ఎందుకు అడ్డుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. ఉప్పుచెరువు ప్రాంతంలో నివశిస్తున్న ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని ఆయన కోరారు. లేనిపక్షంలో ఆ ప్రాంత స్థానికులతో కలిసి సిపిఐ పోరాటం చేస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు యర్రంశెట్టి ఆనందమోహన్, చేవూరి దుర్గాప్రసాద్, ఉప్పుటూరి మాధవరావు, బొల్లోజుల బాల బ్రహ్మాచారి కోటేశ్వరరావు ఉప్పు చెరువు ప్రాంత స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



అక్షర విజేత

11 గురువారం డిసెంబర్2025

# డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను సందర్శించిన కలెక్టర్

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి బుధవారం సందర్శించారు. బోధన్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని వర్ని, చందూర్, మోస్రా మండల పరిషత్ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరుతెన్నులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేయగా, పీ.ఓ, ఓ.పీ.ఓలతో కూడిన బృందాలన్నీ హాజరయ్యారా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్



హితవు పలికారు. పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి, ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని అన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తేవాలని ఆర్ఓలకు సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు. ఇదిలాఉండగా, నవీపేట





మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను ఎన్నికల పరిశీలకులు శ్యాంప్రసాద్ లాల్ సందర్శించారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ తీరును పరిశీలించారు.

## మితిమీరుతున్న కార్పొరేట్ విద్యాసంస్థల ఆగడాలు : టీఎస్ఏ జిల్లా నాయకులు

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : కార్పొరేట్ విద్యాసంస్థల ఆగడాలు మితిమీరుతున్నాయని టిఎస్ఎ జిల్లా నాయకులు జిల్లా విద్యాశాఖాధికారికి ఫిర్యాదు చేశారు. 2026-2027 విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా అడ్మిషన్ ప్రక్రియను ప్రారంభిస్తున్నాయని తక్షణ అనుమతులు లేకుండా కనీసం పదవ తరగతి కూడా పరీక్షలు ప్రారంభం అవ్వకముందే 2026 -27 విద్యా సంవత్సరం ప్రారంభమయిందని చెబుతూ ముందుగానే అడ్మిషన్లు చేస్తూ బడ్జెట్ స్కూళ్ల పొట్ట కొట్టడమే ధ్యేయంగా పెట్టుకొని కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ప్రచారాలు చేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ప్రభుత్వ ప్రైవేటు స్కూల్ల వద్ద అడ్మిషన్ల కొరకై కరపత్రాలను పంచుతూ ప్రభుత్వ స్కూల్లో మెరిట్ స్టూడెంట్స్ ని టార్గెట్ చేసి ఫీజులో రాయితీ ఇస్తామని అడ్మిషన్లు చేసుకుంటూ అదేవిధంగా ప్రైవేట్ బడ్జెట్ స్కూళ్ల దగ్గర కరపత్రాలు పంచుతూ ఫీజులో రాయితీలు ఇస్తామని చెబుతూ విద్యా సంవత్సరం ప్రస్తుతం పూర్తి అవ్వకముందు కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం అవ్వకముందే అడ్మిషన్లు చేస్తున్నారని, అందుకు అనుమతులు లేకుండా ఉన్న విద్యాసంస్థలు అడ్మిషన్ ప్రక్రియను ఆపాలని అదేవిధంగా విద్యా సంవత్సరం ప్రారంభమవ్వకముందే ఏ ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్ కూడా అడ్మిషన్ ప్రక్రియను ప్రారంభించకూడదని డిఈఓ ద్వారా నోటీసులు ఇవ్వాలని టి.ఎస్.ఎ తెలంగాణ స్టూడెంట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జ్వాల వినతి పత్రం అందజేశారు. దీనిపై




స్పందించిన జిల్లా విద్యాశాఖ అధికారి తక్షణమే కార్పొరేట్ ప్రైవేట్ స్కూళ్లకు నోటీసులు జారీ చేస్తామని నూతన విద్యాసంవత్సరానికి గాను ముందుగానే అడ్మిషన్లు చేయకుండా అడ్డుకుంటామని తెలిపారని వారు పేర్కొన్నారు.

# కప్పపహాడ్ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తా.

## బ్యాట్ గుర్తుపై ఓటు వేసి సర్పంచిగా ఆశీర్వదించండి.-సర్పంచ్ అభ్యర్థి జంగిలి బుగ్గ రాములు.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పని చేయడానికి నేను సిద్ధంగా ఉన్నానని మీ అమూల్యమైన ఓటును బ్యాట్ గుర్తుపై వేసి నన్ను సర్పంచిగా ఆశీర్వదించండి అని సర్పంచ్ అభ్యర్థి జంగిలి బుగ్గ రాములు అన్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కప్పపహాడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా జంగిలి బుగ్గ రాములు రానున్న సర్పంచ్ ఎన్నికలలో "బ్యాట్ గుర్తు" పై తమ విలువైన ఓటుని వేసి తనను సర్పంచ్ గా గెలిపించవలసిందిగా కప్పపహాడ్ గ్రామ ప్రజలను విజ్ఞప్తి చేశారు. మన ఊరి ప్రగతి లక్ష్యంగా కృషి చేసేందుకు గ్రామ ప్రజలు నాకు ఒక్క అవకాశం కల్పించాలని ఓటరు దేవుళ్లను వేడుకున్నారు. గ్రామంలో అందరికీ అందుబాటులో ఉండి ఎవరికి ఏ సమస్య రాకుండా సమస్యల పరిష్కార దిశగా గ్రామ అభివృద్ధికి సేవ చేస్తానన్నారు. మీ గ్రామ యువకుడిగా గ్రామ అభివృద్ధికి తోడ్పడే వ్యక్తిగా మీ ముందుకి వస్తున్నాను కాబట్టి ఈనెల 17వ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒకటి గంటల వరకు పోలింగ్ బూత్ లో మీ అమూల్యమైన ఓటును "బ్యాట్ గుర్తు" పై వేసి నన్ను ఆశీర్వదించాలని కోరారు.

**యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులుగా గ్రామానికి అందించిన సేవలు.**

జంగిలి బుగ్గ రాములు కప్పపహాడ్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులుగా గ్రామంలో నిరుపేద కుటుంబాలకు స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్స్ చెక్కులు అందించే విధంగా కృషి చేశారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు గ్రామంలో 92 మందికి అందే విధంగా కృషి చేశారు. గ్రామంలో సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీ లకు 30 లక్షల రూపాయలు శాంక్షన్ చేయించడంలో కీలక పాత్ర వహించారు. అంతేకాకుండా గ్రామంలో నిరుపేదలకు రేషన్ కార్డులు అందేలా కృషి చేశారు.

**సర్పంచిగా ఆశీర్వదించండి గ్రామ అభివృద్ధికి తోడ్పడండి.**

కప్పపహాడ్ గ్రామ అభివృద్ధికి చేయవలసిన ప్రణాళిక నా దగ్గర సిద్ధంగా ఉందని గ్రామంలోని ప్రధాన సమస్యలైన ప్రతి ఇంటికి త్రాగునీటి ఏర్పాటు, ఆరవ వార్డు, పదో వార్డుతో పాటు గ్రామంలో అండర్ డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణం ఏర్పాటు చేయడం, ఇందిరమ్మ రెండవ విడత జాబితాలో గ్రామంలోని ఇల్లు లేని 100 మందికి ఇందిరమ్మ ఇండ్లు అందించే విధంగా కృషి చేస్తాను. గ్రామంలో ముఖ్యంగా




యువత మద్యానికి, చెడు మార్గాలకు బానిసలు కాకుండా యువత మేలుకొలుపు కోరుకు క్రీడా ప్రాంగణం ఏర్పాటుకు కృషి, గ్రామంలోని పాఠశాలల అభివృద్ధి, గ్రామంలోని ప్రతి అర్హులైన వృద్ధులకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు పెన్షన్ సదుపాయం అందించే విధంగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారాలతో నా సాయ శక్తుల కృషి చేస్తానన్నారు

# కేంద్ర మంత్రులు గడ్కరీ, అశ్విని వైష్ణవ్ లను కలిసిన ఎంపీ అర్వింద్

**-పలు సమస్యలపై వినతులు**

**-సానుకూలంగా స్పందించిన మంత్రులు**

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి బుధవారం ఢిల్లీలోని పార్లమెంట్ కార్యాలయంలో కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, అశ్విని వైష్ణవ్ లను బుధవారం వేర్వేరుగా కలిశారు. ఈ సందర్భంగా నిజామాబాద్, జగిత్యాల జిల్లాలకు సంబంధించి పలు విజ్ఞప్తులను అందజేశారు. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ని కలిసి నిజామాబాద్ రైల్వే స్టేషన్ లో కలిసి నిజామాబాద్ రైల్వే స్టేషన్ లో పిట్ లైన్ ల ఏర్పాటు, పార్లమెంట్ పరిధి గుండా పలు రైళ్ల పొడగింపులు, వందే భారత్ సహా పలు నూతన రైళ్ల మంజూరు, అయ్యప్ప స్వాముల కొరకు కొల్లాంకు ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు. అదేవిధంగా కేంద్ర జాతీయ రహదారులు, రవాణా శాఖ మంత్రి గడ్కరీ ని కలిసి జగిత్యాల జిల్లాలో ఎన్ హెచ్ 61,63 లలో హై లెవెల్ బ్రిడ్జిల నిర్మాణం, అంబారీపేట అంతర్గాం గ్రామాల వద్ద ఫ్లైఓవర్లు, అండర్ పాసుల నిర్మాణాలు చేపట్టాల్సిందిగా కోరారు. మంజూరుకు తక్షణమే మౌఖికంగా హామీ ఇచ్చి, సాంకేతికంగా సాంకేతికంగా మంజూరుకు తక్షణ చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అనంతరం కేంద్ర గిరిజన శాఖ సహాయ మంత్రి దుర్గా దాస్ ఉయికే ను సైతం కలిసిన ఎంపీ జగిత్యాల జిల్లాలో బోర్నపల్లి నుండి జగన్నాథపూర్ వరకు హై లెవెల్ బ్రిడ్జిని చేపట్టాలని కోరగా, గిరిజన మంత్రిత్వ శాఖ ద్వారా నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్ మంత్రి అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.





## స్వాములకు అయ్యప్ప విగ్రహం, పూజ సామాగ్రి బహుకరించిన గ్రామ మహిళలు.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

అయ్యప్ప స్వాములకు తమ పొదుపు డబ్బులతో అయ్యప్ప విగ్రహం, పూజ సామాగ్రి బహుకరించిన గ్రామ మహిళలు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తులే కలాన్ (పెత్తుల) గ్రామ మణికంఠ సన్నిధాన స్వాములకు ఉచితంగా అయ్యప్ప



విగ్రహంతో పాటు, 40 వేల రూపాయల గల పూజా సామాగ్రిని గ్రామ మహిళలు సువర్ణ, మంగ, మమత, మాధవి, సునీత, సమతలు అయ్యప్ప స్వాముల కష్టాలను చూసి నెలకు 500 చొప్పున పొదుపు చేసి ఆ డబ్బుతో అయ్యప్ప స్వాములకు అయ్యప్పస్వామి విగ్రహంతో పాటు పూజా సామాగ్రి అందించారు. ఈ కార్యక్రమంలో మణికంఠ సన్నిధాన గురుస్వాములు జనార్దన్ గౌడ్, యాదగిరి, జంగారెడ్డి, పాండు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధియే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తా చేస్తా.

## -ఉంగరం గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించండి.

## -చర్ల పటేల్ గూడ సర్పంచ్ అభ్యర్థి కాలే గణేష్.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

గ్రామ అభివృద్ధియే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తా అని చర్ల పటేల్ గూడ సర్పంచ్ అభ్యర్థి కాలే గణేష్ తెలిపారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం చర్ల పటేల్ గూడ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కాలే గణేష్ ఉంగరం గుర్తు పై ఓటు వేసి గ్రామ సర్పంచ్ గా నన్ను గెలిపించాలని గ్రామ ఓటర్లను విజ్ఞప్తి చేశారు. గ్రామంలో నాకున్న బలం, బలగం మీరేనని సర్పంచ్ ఎన్నికలలో నన్ను ఆశీర్వదిస్తే గ్రామ అభివృద్ధి కోసం పాటుపడతానని అన్నారు. గతంలో కూడా నన్ను 2013 నుండి 2018 సంవత్సరం వరకు సర్పంచ్ గా నన్ను ఎన్నుకున్నారు. అదే నమ్మకంతో మళ్లీ మీ ముందుకు ఉంగరం గుర్తుతో సర్పంచ్ అభ్యర్థిగా వస్తున్నాను. గ్రామంలో ఎవ్వరికీ ఏ సమస్య వచ్చినా గ్రామ పెద్దగా అందరికీ అందుబాటులో ఉంటూ



గ్రామస్తుల సమస్యను పరిష్కరించడంలో ఎప్పుడు ముందుంటున్నానని, నిరంతనం ప్రజలలో ఉండి ప్రజల కోసం అందుబాటులో ఉండే నాయకుడిని సర్పంచిగా ఎన్నుకునే బాధ్యత మీపై ఉందనే విషయం మరవద్దు అన్నారు. నేను అధికారం కోసం రాలేదని మీ ఇంటి మనిషిగా ఎన్నికలలో పోటీ చేస్తున్నానని ఈనెల 17వ తేదీ ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుపై వేసి మీ మద్దతు నాకు తెలపాలని కోరారు.

**సర్పంచ్ గా గెలిపిస్తే చర్ల పటేల్ గూడ అభివృద్ధి చూపిస్తా.**

గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని, గ్రామంలో విద్యార్థులు యువత కోసం నూతన లైబ్రరీ నిర్మాణం, నూతన వాటర్ ఫిల్టర్ నిర్మాణం, గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ ల విగ్రహాల ఏర్పాటు, నూతన గ్రామ సచివాలయ (పంచాయితీ) నిర్మాణం, గ్రామంలో యువత క్రీడారంగంలో రాణించడానికి క్రీడా ప్రాంగణం ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు.

## మూడవ విడత పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా మూడవ విడతలో ఎన్నికలు జరిగే మండలాల పోలింగ్ సిబ్బంది సెకండ్ ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, జనరల్ అబ్జర్వర్ శ్యాంప్రసాద్ లాల్ సమక్షంలో బుధవారం నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల



సముదాయంలోని ఎన్.ఐ.సీ హాల్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. ఈ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్ నిశితంగా పరిశీలించారు. ఏకగ్రీవం అయిన వాటిని మినహాయిస్తూ, ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్న మిగిలిన గ్రామ పంచాయతీలకు సంబంధించి ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. ఈ ప్రక్రియలో నోడల్ అధికారి పవన్ కుమార్, జిల్లా పంచాయతీ కార్యాలయం ఏ.ఓ రాజబాబు పాల్గొన్నారు.

## రెండో విడత పోలింగ్ సందర్భంగా ప్రచార కార్యక్రమాలు నిషేధం



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : గ్రామ పంచాయతీ ఎన్నికల రెండో విడత పోలింగ్ ప్రక్రియను పురస్కరించుకుని రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళిని అనుసరిస్తూ జిల్లాలో ఈ నెల 14న ఎన్నికలు జరుగనున్న ధర్పల్లి, డిచ్పల్లి, ఇందల్వాయి, మాక్లూర్, మోపాల్, నిజామాబాద్, సిరికొండ, జక్రాన్పల్లి మండలాల పరిధిలో ఈ నెల 12వ తేదీ సాయంత్రం 5.00 గంటల నుండి ప్రచార కార్యక్రమాలపై నిషేధం అమలులోకి వస్తుందని, ఎన్నికలు ముగిసేంత వరకు ఆంక్షలు అమలులో ఉంటాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. 44 గంటల సైలెన్స్ పీరియడ్ సమయంలో పై మండలాలలో ఎవరు కూడా బహిరంగ ఎన్నికల ప్రచారం చేయరాదని అన్నారు. ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి, ఎం.సి.సి బృందాలు, పోలీస్ అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని, కట్టుదిట్టమైన నిఘా కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. కాగా, ఈ నెల 12వ తేదీ శుక్రవారం సాయంత్రం 5.00 గంటల నుండి ఎన్నికలు ముగిసే వరకు పై మండలాల్లో మద్యం షాపులను, కల్లు దుకాణాలను మూసివేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# మెడికవర్ హాస్పిటల్ లో థైరాయిడ్ చికిత్సకు ఆధునిక పద్ధతులతో వైద్యం

**- మెడికవర్ ఆసుపత్రి**

**జనరల్ సర్జన్ డా. మనోజ్**




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ప్రస్తుత కాలంలో థైరాయిడ్ సమస్యలు వేగంగా పెరుగుతున్నాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. జీవనశైలి మార్పులు, మానసిక ఒత్తిడి, హార్మోన్ అసమతుల్యత వల్ల మహిళలు, పురుషులు, యువతలో కూడా థైరాయిడ్ వ్యాధులు ఎక్కువగా నమోదవుతున్నాయన్నారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి జనరల్ సర్జన్ డా. మనోజ్ మాట్లాడుతూ థైరాయిడ్ గ్రంధి శరీరంలోని మెటబాలిజం, శక్తి వినియోగం, హార్మోన్ సమతుల్యాన్ని నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ గ్రంధి మరీ ఎక్కువగా పనిచేసే “హైపర్ థైరాయిడిజం”, తక్కువగా పనిచేసే “హైపో థైరాయిడిజం” అనే రెండు ప్రధాన రకాల సమస్యలు కనిపిస్తాయని తెలిపారు. థైరాయిడ్ లక్షణాలు బరువులో వేగమైన మార్పులు, అలసట, నిస్సత్తువ, జుట్టు రాలడం, గుండె వేగం మారడం, మానసిక ఆందోళన, మెడ వద్ద వాపు వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని ఆయన సూచించారు. థైరాయిడ్ నిర్ధారణలో థైరాయిడ్ ప్రొఫైల్, అల్ట్రాసౌండ్, అవసరమైనప్పుడు ఫైన్ నీడిల్ బయాప్సీ వంటి పరీక్షలు అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రారంభ దశలోనే గుర్తించి సరైన చికిత్స అందిస్తే పేషెంట్లు పూర్తిగా కోలుకునే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. మెడికవర్ ఆసుపత్రిలో ఆధునిక డయాగ్నస్టిక్ సదుపాయాలు, నిపుణుల బృందం, మినిమల్ ఇన్వేసివ్ సర్జరీ టెక్నిక్స్ తో థైరాయిడ్ సంబంధిత చికిత్సలు అత్యంత విజయవంతంగా నిర్వహిస్తున్నామని డా. మనోజ్ అన్నారు. ఆరోగ్యకరమైన ఆహారం, ఒత్తిడి నియంత్రణ, పర్యాయపరీక్షలు వంటి చర్యలు థైరాయిడ్ సమస్యలను ముందస్తుగా నివారించడంలో ముఖ్యమని సూచించారు.




# కిరాణా దుకాణంలో విద్యుదాఘాతం... ఆస్తినష్టం






అక్షరవిజేత మామడ: మండలంలోని అనంతపేట గ్రామానికి చెందినకొలిప్యాక శ్రీనివాస్ కిరాణా షాపు బుధవారం రోజున ఎలక్ట్రిక్ షార్ట్ సర్క్యూట్ మూలంగా పూర్తిగా దగ్ధమైంది. బాధితుడు తెలిపిన కథనం ప్రకారం.. షాపును మూసి ఇంటికి భోజనం చేయడానికి వెళ్లిన కొద్దిసేపట్లో కిరాణా షాప్ నుంచి దట్టమైన పొగలు రావడంతో చుట్టుపక్కల వారు గమనించి, విద్యుత్ వైరును కట్ చేసి దుకాణం లోపలికి వెళ్లి మంటలను ఆర్పి వేశారు. ఈ ప్రమాదంలో సుమారు అరవైవేల వేల రూపాయల విలువ గల కిరాణా సరుకులు, ఇతర సామాగ్రి కాలిపోయినట్లు శ్రీనివాస్ తెలిపాడు. ప్రభుత్వం స్పందించి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

# ప్రమాదవశాత్తు రైలు కింద పడి వ్యక్తి మృతి



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ప్రమాదవశాత్తూ ఓ వ్యక్తి రైలు, ప్లాట్ ఫారం మధ్య పడిపోగా రైలు కదలడంతో మృతి చెందిన ఘటన బుధవారం ఉదయం చోటు చేసుకుంది. నిజామాబాద్ స్టేషన్ మేనేజర్ కిరణ్ కుమార్ ఇచ్చిన సమాచారం ప్రకారం ఓ గుర్తు తెలియని అందాజ 40-45 సంవత్సరాల వయసు గల పురుషుడు రైలు ఎక్కుతూ ప్రమాదవశాత్తూ ఫ్లాట్ ఫారం మధ్యలో నలిగిపోయి తీవ్ర గాయలతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుని గుర్తించుటకు ఎటువంటి ఆధారాలు లబించలేదని, మృతుని కుడి చేయికి మధ్య వేలు తెగి ఉందన్నారు. బ్లాక్ కలర్ ట్రాక్ ఫ్యాంట్, అప్పర్ దరించి యున్నాడని, మృతుని గురించి వివరాలు తెలిసినచో రైల్వే హెడ్ కానిస్టేబుల్ హన్మండ్లు సెల్ నంబర్ 8712568440కి సమాచారం ఇవ్వాలని కోరారు.

# విద్యుత్ అధికారుల

# నిర్లక్ష్యం...

## -కష్టాలు పడుతున్న రైతులు



అక్షర విజేత:చిగురుమామిడి :
రెండు నెలల క్రితం విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను పగులగొట్టి దానిలో నుండి కాపర్ వైరు ఎత్తుకెళ్లిన ఘటన సమాచారం విద్యుత్ అధికారులకు తెలియపరిచినప్పటికి అధికారుల నిర్లక్ష్యంతో రైతులు నానా కష్టాలు పడుతున్నారు.వివరాల్లోకి వెళ్తే కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట,కొండాపూర్ గ్రామాల శివారులో హుస్నాబాద్- ఇందుర్తి రహదారిలో నరసింహ స్వామి గుట్ట వద్ద ఉన్న నవాబుపేటకు చెందిన రైతులు అన్నవేని రాములు,అన్నవేణి,నాగరాజు,సిద్ది సది వ్యవసాయ పొలాలకు సంబంధించిన ట్రాన్స్ఫార్మర్ తో పాటు సిద్ది సది,రాజశేఖర్,గుళ్ళ వెంకటయ్యలకు చెందిన రెండవ ట్రాన్స్ఫార్మర్ గత రెండు నెలల క్రితం దొంగలు పగలగొట్టి అందులోనీ కాపర్ వైరుని అపహరించారు.ఈ సమాచారాన్ని రైతులు సంభందిత విద్యుత్ అధికారులకు తెలిపారు.అధికారులు తమ వ్యవసాయ బావులకు కరెంట్ సరఫరా కోసం ట్రాన్స్ఫార్మర్ లు ఏర్పాటు చేయాలని విన్నవించుకోగా విద్యుత్ శాఖ ఏఈ ఘటన స్థలాన్ని పరిశీలించి ట్రాన్స్ఫార్మర్ లు ఏర్పాటు చేస్తామన్నారు.కానీ ఇప్పటికి రెండు మూడు నెలల గడుస్తున్నా అధికారులు అటు వైపు తొంగిచూడటం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు.పలు మార్లు విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా నిర్లక్ష్యంగా నిమ్మకు నీరెత్తినట్టు కాలయాపన చేస్తున్నారని రబీ సీజన్ ప్రారంభం కావడంతో పంటలకు నీరు అందించడానికి కరెంట్ సరఫరా అవసరమని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పొలాలు దున్ని నార్లు వేసే సమయంలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో నార్లు వేయాలా వద్దా అనే సందిగ్ధంలో రైతులు ఉన్నారు.విద్యుత్ శాఖ పై అధికారులు స్పందించి సమస్య పరిక్షించేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు

# బీసీ అభ్యర్థులను గెలిపించండి

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : మొదటి విడత పంచాయతీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను పెద్ద ఎత్తున గెలిపించుకుందామని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నరాల సుధాకర్ పిలుపునిచ్చారు. నగరంలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నరాల సుధాకర్ మాట్లాడారు. కులాలు, బంధుత్వాలకు అతీతంగా, ప్రలోభాలకు అతీతంగా, మనస్సాక్షిగా బీసీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించుకుందామని పేర్కొన్నారు. జనాభాలో దాదాపు 60 శాతం ఉన్న మనకు 42 శాతం రిజర్వేషన్లు రాబోతుండగా కొందరు అగ్రవర్ణాల వారు అడ్డుకున్నారని పేర్కొన్నారు. బీసీ లందరూ ఏకమైతే దాదాపు 70% పంచాయతీలను వశం చేసుకోవచ్చన్నారు. భవిష్యత్తులో దామాషా ప్రకారం రిజర్వేషన్లు దక్కాలంటే ఈ పంచాయతీ ఎన్నికల్లో బీసీలు సత్తా చాటాలన్నారు. ఈకార్యక్రమంలో ఆకుల ప్రసాద్, దర్శనం దేవేందర్, కొయ్యాడ శంకర్, వాసం జయ, బసవ సాయి, బాలన్న, సురేందర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.




# వైఎస్ఆర్సిపి లోనికి 150 కుటుంబాలు చేరడం అన్నది వాస్తవం కాదు

కోడుమూరు
సి బెలగల్ మండలంలో కంపధాహాల్ గ్రామస్తులు మంగళవారం టిడిపి నుంచి 150 కుటుంబాలు వైయస్సార్ పార్టీలో చేరినారని అన్నది వాస్తవము కాదు వారు వైసీపీ పార్టీవారే టిడిపి పార్టీ వారు కాదు అని సి బెళగల్ మండల టిడిపి నాయకులు మరియు కంపల్ టిడిపి నాయకులు తెలియజేశారు మరియు సి.బెళగల్ మండలం టిడిపి నాయకులు ఎంపీటీసీ ఈరన్న గౌడ్ కంపాడు సత్యారెడ్డి యాకోబు కొత్తకోట బి హరి మాట్లాడుతూ సి బెళగల్ మండలంలోని కంపాదహాలు గ్రామస్తులు వారు వైసీపీ పార్టీ చెందిన వారే వైసీపీ పార్టీలో ఉన్నవారే టిడిపి పార్టీలో ఎంపీటీసీలు ఎత్తిపోతల కమిటీ మెంబర్లు గ్రామ సర్పంచ్ వార్డు మెంబర్లు ఎవరు టిడిపి పార్టీని వీడి వైసీపీ పార్టీలో చేరలేదని నొక్కి వాక్యానించారు కావున వైసీపీ పార్టీ వారు టిడిపి పార్టీ మీద బురదల్లే కార్యక్రమం చేశారని వైసీపీ పార్టీ వారిని వైసీ పార్టీలోకి చేర్చుకొని టీడీ పార్టీ నుంచి వచ్చిన వారిని తెలపడం సమంజసం కాదని తెలియజేశారు మండలంలోని కోడుమూరు సీనియర్ నాయకులు కే డి సి సి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి మరియు కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి సారథ్యంలో టిడిపి పార్టీ పటిష్టముగా ఉన్నదని తెలియజేస్తూ , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వారు ఇలాంటి అబద్ధపు ప్రచారాలు మానుకోవాలని సూచించారు, ఇలా చేస్తేకోడుమూరు నియోజకవర్గ వైసిపి పార్టీ అపహస్యపాలవుతుందని తెలియజేశారు మరియు మండలంలోని టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు వచ్చే స్థానిక ఎన్నికలను అన్ని గ్రామ పంచాయతీలలో టిడిపి పార్టీ ని మేమంతా గెలిపించి కేడీసీసీ చైర్మన్ డి విష్ణువర్ధన్ రెడ్డి కి మాట ఇస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చంద్రశేఖర్ ఎంపీటీసీ ఈరన్న గౌడ్, పోలకల్ అమర్, ధనుంజయ కంపాడు సత్యరెడ్డి సర్పంచు రాముడు, తెలుగు యువత అధ్యక్షులు బి హరి మరియు వివిధ గ్రామాల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనం గా మహాలక్ష్మి (శుక్రవారం దేవుడు)ఆలయ వార్షికోత్సవం.



అక్షరవిజేత మామడ: మండలంలోని పొన్కల్ గ్రామంలో గత మూడు సంవత్సరాలక్రితం నూతనంగా నిర్మించిన శుక్రవారం దేవుడు(మహాలక్ష్మి )ఆలయ వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు.వర్షాలు సమృద్ధిగా కురవాలని పంటలు పండాలని మొక్కుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ జంగిలి శ్రీనివాస్ క్యాషియర్ శ్రీనివాస్ రెడ్డి, వీడిసి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# 35వ డివిజన్ లో బీటీ రోడ్డు పనులు ప్రారంభం





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :
నగరంలోని 35వ డివిజన్ లోని నాందేవ్ వాడలోని పలు ప్రాంతాల్లో బీటీ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. బుధవారం డివిజన్ లో ప్రారంభమైన బీటీ రోడ్డు పనులకు స్థానిక తాజామాజీ కార్పొరేటర్ ఎర్రం సుధీర్ కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. డివిజన్ లో సీసీ రోడ్డు లేని ప్రాంతాల్లో బీటీ రోడ్డులు వేయించారు. డివిజన్ లో బీటీ రోడ్డు వేయడంతో కాలనీలో రోడ్లు సుందరంగా మారాయి. దీంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# వైద్య విధాన పరిషత్ ను రద్దు చేయాలి

**- వేతనాలు ప్రధాన ఖాతా (010) ద్వారా చెల్లించాలి - గజ్వేల్ జిల్లా ఆసుపత్రి ఉద్యోగుల ఏకగ్రీవ డిమాండ్**



అక్షర విజేత గజ్వేల్:
వైద్య విధాన పరిషత్ ఉద్యోగుల వేతనాలను 010 అకౌంట్ ద్వారా చెల్లించాలని, వైద్య విధాన పరిషత్ రద్దు చేసి డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ సర్వీసెస్ ఏర్పాటు సంబంధించిన ప్రక్రియని త్వరగా పూర్తిచేయాలని కోరుతూ సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో బుధవారం జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ అన్నపూర్ణ కు ఆసుపత్రి సిబ్బంది సామూహిక సంతకాలతో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది మాట్లాడుతూ ప్రభుత్వ ప్రధాన ఖాతా ద్వారా వేతనాలు చెల్లించడం వల్ల వేతనాల చెల్లింపులో పారదర్శకత, ఉద్యోగ భద్రత సేవానిబంధనల్లో స్పష్టత లభిస్తుందని సిబ్బంది వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓలు, వైద్యులు,నర్సింగ్ అధికారులు,పారా వైద్య సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

# వినాయక్ నగర్ లో చైన్ స్నాచింగ్



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :
నగరంలోని వినాయక్ నగర్ లో చైన్ స్నాచింగ్ ఘటన చోటు చేసుకుంది. బుధవారం ఉదయం ఒక మహిళ ఇంటి ముందు ఒంటరిగా పనులు చేసుకుంటుంది. సదరు మహిళను అడ్రస్ అడిగి మాటల్లో పెట్టిన గుర్తు తెలియని వ్యక్తి ఆమె మెడలో నుంచి బంగారు గొలుసును దోచుకెళ్లారు. ఇందుకు సంబంధించిన వీడియో సీసీ ఫుటేజీలో రికార్డు అయింది. ఇందులో ఇద్దరు వ్యక్తులు మాస్క్ ధరించి ఉన్నారు. నాలుగో టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

# ఉంగరం గుర్తుపై ఓటు వేసి గ్రామ అభివృద్ధికి తోడ్పడండి.

**-బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఏనుగు నరేందర్ రెడ్డి.**



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
తుర్కగూడ గ్రామ ప్రజలు ఉంగరం గుర్తుపై ఓటు వేసి గ్రామ అభివృద్ధికి తోడ్పడండి అని బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఏనుగు నరేందర్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తుర్కగూడ గ్రామ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఏనుగు నరేందర్ రెడ్డి తమ విలువైన ఓటును ఉంగరం గుర్తుపై వేసి తుర్కగూడ గ్రామ అభివృద్ధి చేసేందుకు నాకు అవకాశం కల్పించాలని గ్రామం ఓటర్లను విజ్ఞప్తి చేశారు.

తుర్కగూడ గ్రామ ప్రజలు ఇదివరకే నన్ను ఉపసర్పంచిగా గెలిపించి ఆదరించారని, అదే కృతజ్ఞతా భావంతో మళ్లీ మీ ముందుకు సర్పంచ్ అభ్యర్థిగా నీ ముందుకు వస్తున్నానని ఈనెల 17వ తేదీన మీ విలువైన ఓటును “ఉంగరం గుర్తు” పై వేసి నన్ను ఆశీర్వదించాలని గ్రామస్తులను కోరారు. గ్రామ సర్పంచిగా నన్ను గెలిపిస్తే తెలంగాణ రాష్ట్రంలో తుర్కగూడ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా నిలబెడతానని అన్నారు.

విజేత



# పంచాయతీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**-ఎన్నికల సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ -భద్రత బలగాలతో గ్రామాలకు చేరుకున్న పోలింగ్ సిబ్బంది**

**మండల కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎన్నికల పరిశీలకులు హరిత ఐఏఎస్**

అక్షర విజేత గజ్వేల్ :
2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని,మండలంలోని 16 గ్రామపంచాయతీలకు గాను ఎర్రవల్లి గ్రామం ఏకగ్రీవం అవడంతో 15 గ్రామ పంచాయతీలకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంపీడీవో విక్రమ్ తెలిపారు.ఈ సందర్భంగా బుధవారం రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్కూక్ మండల కేంద్రంలో మర్కూక్ ఎంపీడీవో బేతి విక్రమ్ అధ్యక్షతన డిస్ట్రిబ్యూషన్ మరియు రిసెప్షన్ సెంటర్ ను ఏర్పాటు చేసి ఎన్నికల విధులకు హాజరైన సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని ఇచ్చి ప్రత్యేక బస్సుల ద్వారా వారికి కేటాయించిన గ్రామాలకు పంపించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎన్నికల పరిశీలకులు హరిత ఐఏఎస్ సందర్శించడం జరిగింది.గురువారం ఉదయం 7నుండి మధ్యాహ్నం 1గంటల వరకు పోలింగ్ నిర్వహించి,మధ్యాహ్నం 2గంటల నుండి కౌంటింగ్ నిర్వహించి ఎన్నికల ఫలితాలను ప్రకటించిన అనంతరం వారు తిరిగి వచ్చి మర్కుక్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి రిసీవింగ్ సెంటర్ లో రిపోర్ట్




చేయడం జరుగుతుంది అని ఎంపీడీవో విక్రమ్ తెలిపారు.

# సాలూరా లో ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన పోలీస్ కమిషనర్

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : తొలి సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లను జిల్లా పోలీసు కమిషనర్ పి. సాయి చైతన్య మంగళవారం క్షేత్రస్థాయిలో సమీక్షించారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వివిధ గ్రామ పంచాయతీలకు సంబంధించిన ఎన్నికల



సామాగ్రి తరలింపు ప్రక్రియను ఆయన నిశితంగా పరిశీలించారు. అదే సమయంలో సాలూరులోని ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని కూడా సీపీ తనిఖీ చేశారు. భద్రతా ఏర్పాట్లు, బందోబస్తు విధానాలు, సిబ్బంది నియామకం పై సంబంధిత అధికారులు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల సామాగ్రి భద్రపరిచే విషయంలో పూర్తి అప్రమత్తత పాటించాలని సీపీ స్పష్టం చేశారు. పోలింగ్ ఉదయం, మధ్యహ్నాం, సాయంత్రం కౌంటింగ్ గురువారం జరుగనున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. సీపీతో పాటు బోధన్ ఎసీపీ శ్రీనివాస్, బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు తదితరులు పాల్గోన్నారు.

# అనంతపురం పోలీసుల నుంచి మహిళల భద్రతకు శక్తివంతమైన అడుగు

**-జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు సవీరా నర్సింగ్ కళాశాలలో 'శక్తి' యాప్ పై అవగాహన....**

అనంతపురం
అనంతపురం:మహిళల భద్రతను మరింత బలోపేతం చేయడానికి బిఅనంతపురం జిల్లా పోలీస్ శాఖ విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలను చేపట్టింది. ఇందులో భాగంగా 'శక్తి' యాప్‌ను మహిళలకు రక్షణ కవచంగా పరిచయం చేస్తూ, ఆ యాప్ వినియోగం అత్యవసర సమయాల్లో ఎంత కీలకమో అనంతపురం మహిళా డీఎస్పీ ఎస్. మహబూబ్ బాషా గారు వివరించారు.జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు సవీరా నర్సింగ్ కళాశాలలో నిర్వహించిన చైతన్య కార్యక్రమంలో డీఎస్పీ గారు మహిళా భద్రతపై పలు విషయాలను విద్యార్థినులతో పంచుకున్నారు. ప్రమాదకర పరిస్థితుల్లో 'శక్తి' యాప్ లోని ఎస్.ఓ.ఎస్ బటన్ లేదా డయల్ 112 ద్వారా ఇచ్చే సమాచారం 10 నిమిషాల్లో పోలీసులను ఘటనాస్థలానికి చేరవేస్తుంది అని తెలిపారు.
ఈకార్యక్రమంలో మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, గుడ్ టచ్%–%బ్యాడ్ టచ్, మత్తు పదార్థాల అనర్థాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ నేరాల నుంచి రక్షణ వంటి అంశాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు.
బాల్యవివాహాల అనర్థాలు మరియు చట్టపరమైన పరిణామాలు గురించి కూడా ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. బాల్యవివాహాలు చిన్నారుల శారీరక%–%మానసిక ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తాయని, వారి విద్య, భవిష్యత్తు అవకాశాలు నశించే ప్రమాదం ఉందని డీఎస్పీ గారు స్పష్టం చేశారు. బాల్యవివాహాల నిషేధ చట్టం (పిసీఎంఎ%–%2006) ప్రకారం 18 ఏళ్ల లోపు అమ్మాయి, 21 ఏళ్ల లోపు అబ్బాయిని వివాహం చేయడం శిక్షార్హమని, అలాంటి ఘటనలను గుర్తిస్తే వెంటనే చైల్డ్‌లైన్ 1098 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని విద్యార్థినులను కోరారు. సమాజం కలిసి ముందుకు వస్తేనే బాల్యవివాహాల వంటి సామాజిక దుష్ప్రవృత్తులను పూర్తిగా నిర్మూలించడం సాధ్యమని తెలిపారు.
ఇందుకు తోడు అత్యవసర సమయంలో ఉపయోగపడే ప్రధాన హెల్ప్‌లైన్ నంబర్లను డీఎస్పీ గారు గుర్తుచేశారు:




డయల్ 100 / 112 %–% అత్యవసర సహాయం
చైల్డ్‌లైన్ 1098 %–% పిల్లల రక్షణ
గృహ హింస %– 181
%మహిళల వేధింపులు %– 1091
%సైబర్ నేరాలు %–% 1930 (టోల్ ఫ్రీ)
సైబర్ మిత్ర %–% ఆన్‌లైన్ సాయం
మహిళలు తమ భద్రతకు సంబంధించిన చట్టాలు మరియు రక్షణ వనరులను తప్పనిసరిగా తెలుసుకోవాలని డీఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమాల ద్వారా మహిళల్లో స్వీయ భద్రతపై చైతన్యాన్ని పెంపొందించడం లక్ష్యమని తెలిపారు.

# మన హక్కులు గూర్చి తెలుసుకుందాం

పాతపట్నం
మానవ హక్కులే ప్రజాస్వామ్యానికి పంచప్రాణాలు అని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పాతపట్నం ప్రధానోపాధ్యాయులు ఎస్.వైకుంఠ రావు అన్నారు. నేడు పాఠశాల లో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం ను నిర్వహించారు. 1948 డిసెంబర్ 10 తేదీన ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల ప్రకటన చేసిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని పాఠశాలలో నిర్వహించి విద్యార్థులకు హక్కులపై అవగాహన కల్పించారు. నల్ల తారక రామారావు మాట్లాడుతూ బానిసత్వం ,జాతి ,మతం ,కులం లింగ మరియు భాష పరమైన వివక్ష లేని సమసమాజ స్థాపన మానవ హక్కుల ప్రధాన ఉద్దేశ్యము అని తెలిపారు. వివక్ష లేని ,ప్రశాంత జీవనం గడిపే హక్కు పౌరులకి కలదని, ప్రభుత్వాలు వాటిని కాపాడాలని వారు అన్నారు. ఈ సందర్భంగా మానవ హక్కుల కోసం పోరాటం సాగించిన అన్నా రూజువెల్ట్ , మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్, నెల్సన్ మండేలా, మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మాలాలా యూసఫ్ జాయ్ మొదలగు ప్రముఖుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కోటి ,విజయ్ ,హేమలత ,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ ను సందర్శించిన నేషనల్ హుమన్ రైట్స్ జిల్లా చైర్మన్. టీ .ఆంజనేయ

ఎమ్మిగనూరు డిసెంబర్ 10
ప్రభుత్వ ఆస్పటల్ నందు సూపర్డెంట్ డా. ఆది నాగేష్ ని మర్యాదపూర్వకంగా నేషనల్ .హుమన్ రైట్ ప్రొటెక్షన్ కౌన్సిల్ కర్నూలు జిల్లా చైర్మన్ టి ఆంజనేయ కలవడం జరిగింది హాస్పటల్ నందు రోగుల బాగోదని గూర్చి డిస్కషన్ చేయడం జరిగింది. హాస్పిటల్ నందు జి య. కిషోర్ కుమార్ అను వ్యక్తికి బర్త్ సర్టిఫికెట్ ను సూపర్డెంట్ చేతులు మీదగా అందివ్వడం జరిగింది ఇక్కడ హాస్పిటల్ లో పుట్టిన మరణించిన. సర్టిఫికెట్లు ఇచ్చిన గడువుసకాలంలో అర్జీదారులకు త్వరగా ఇవ్వాలని కోరుతూ రోగులకు సర్వ రోగాలకు మెరుగైన వైద్యం అందివ్వాలని హాస్పిటల్ సిబ్బంది వారితో కూడా మాట్లాడుతూ రోగులకు చాలా శ్రద్ధతో వారి పట్ల సమస్యలను విని వారిని ప్రేమతో వైద్యం అందించాలని హాస్పిటల్ సిబ్బందితో హాస్పిటల్స్ సూపర్డెంట్ డా. అది నాగేష్ టి. ఆంజనేయ. మాట్లాడారు

# కొత్తూరు ప్రభుత్వ హైస్కూల్‌లో 76వ గ్రిగ్స్ క్రీడా పోటీలను ప్రారంభించిన పాతపట్నం ఎమ్మెల్యే ఎంజీఆర్

**పీఎంశ్రీ నిధుల నుండి 6.50/-లక్షల రూపాయలతో పూర్తిచేసిన ఆర్వో (%=ూ%) వాటర్ ప్లాంట్ మరియు కిచెన్ గార్డెన్లను ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్**

శ్రీకాకుళం జిల్లా :పాతపట్నం నియోజకవర్గం :
కొత్తూరు రిపోర్టర్ డిసెంబర్ 10పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయిలో అంతర పాఠశాలల బాలబాలికల 76వ గ్రిగ్స్ క్రీడా పోటీలను పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రారంభించారు. అలాగే పీఎంశ్రీ నిధుల నుండి నిర్మించిన ఆర్వో (%=ూ%)వాటర్ ప్లాంట్ మరియు కిచెన్ గార్డెన్ లను స్థానిక శాసనసభ్యులు మామిడి గోవిందరావు ప్రారంభం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంజీఆర్ మాట్లాడుతూ%౯% "విద్యతో పాటు క్రీడలు కూడా విద్యార్థుల్లో క్రమశిక్షణ, ధైర్యసాహసాలు, నాయకత్వ లక్షణాలు పెంపొందించే శక్తివంతమైన వేదికని, మన పాతపట్నం నియోజకవర్గం నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయికి వెళ్లే క్రీడాకారులు సంఖ్య పెరగాలని,అందుకు అవసరమైన ప్రోత్సాహం, మౌలిక వసతులు ప్రభుత్వం అందిస్తోందని, ప్రతీ విద్యార్థి క్రీడల్లో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకోవాలి" అని ఎంజీఆర్ అన్నారు.తరువాత వివిధ ఆటపోటీల్లో పాల్గొనబోయే విద్యార్థులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో కొత్తూరు మండల అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 3 రోజుల కడప ఇస్తేమా ఇస్లామిక్ ఆధ్యాత్మిక సదస్సును విజయవంతం చేస్తాం

**- Nmd ఫిరోజ్.**



ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల దీన్ ఏ తబ్లీగ్ ఇస్తేమా కడప నగరంలోని కొప్పర్తి ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో జనవరి 23, 24, 25 తేదీలలో జరగనున్న సభ ఏర్పాట్లను తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి %చీఎం% ఫిరోజ్ గారు ఇస్తేమా కమిటీ సభ్యులతో కలిసి ఇస్తేమా ప్రాంగణాన్ని సందర్శించి వారితో వివిధ అంశాల పై చర్చించారు.ఈ సందర్భంగా ఇస్తేమా కమిటీ సభ్యులు వివిధ పెండింగ్ లోనున్న పనులు, ప్రభుత్వ అనుమతుల అంశాలను %చీఎం% ఫిరోజ్ గారి దృష్టికి తీసుకురావడంతో వాటి పరిష్కారం కొరకు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు %చీఎం% ఫరూక్ గారికి తెలియజేశారు.ఈ సందర్భంగా %చీఎం% ఫిరోజ్ గారు మాట్లాడుతూ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుండి దాదాపు 5 లక్షల మందికి పైగా ముస్లిం సోదరులు 3 రోజుల పాటు ఈ ఇస్తేమాకు హాజరు కానున్నరాని వారికి ప్రభుత్వం తరుపున మౌలిక వసతుల కల్పన కొరకు ఇదివరకే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు %చీఎం% ఫరూక్ గారి చొరవతో పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు.ఈ ఇస్తేమా ప్రాంగణంలో పెండింగ్ లోనున్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు, తాగునీటి సరఫరా, తాత్కాలిక రోడ్ నిర్మాణం, రవాణా సౌకర్యాలు, పార్కింగ్ తదితర అంశాల పై ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. కడపలో జరగబోయే అత్యంత భారీ స్థాయిలో జరగబోయే ఇస్లామిక్ ఆధ్యాత్మిక సదస్సును విజయవంతం చేసేందుకు తన వంతు సహాయసహకారాలు తప్పక అందిస్తామని తెలియజేశారుఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మనియార్ ఖలీల్ అహ్మద్, కడప మైనారిటీ సంక్షేమ అధికారి హిదాయతుల్లా, ఇమాముల సంఘం అధ్యక్షులు హాఫిజ్ అంజాద్ భాష, నీటి సంఘం చైర్మన్ చాబోలు ఇలియాస్, హాఫిజ్ అబ్దుల్ హాది, కడప టీడీపీ పట్టణ ప్రెసిడెంట్ మన్సూర్ అలీ,సీనియర్ టీడీపీ నాయకులు జీలాని భాష, సలాం,కడప నగర జామత్ అమీర్ అబ్దుల్ ఖదీర్, నూరుల్లా ఖాన్, అబ్దుల్ సలాం మౌలాన,పిట్టాల హనీఫ్, పఠాన్ జాకీర్ అలీ, మిద్దె హుస్సేని,మునీర్,ఖాధర్ కింగ్ బుగ్గారాముడు మరియు మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఏ బి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం




రేపల్లె . 10 12 25 స్థానిక శ్రీ ఏ బి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రేపల్లె నందు, కళాశాల ఇన్ ఛార్జ్ ప్రిన్సిపాల్ డా. ఎమ్ నరసయ్య అధ్యక్షతన రాజనీతి శాస్త్రం అధ్యాపకురాలు ఎన్ సుభాషిణి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం నిర్వహించటం జరిగింద. ఈ కార్యక్రమంలో ఐక్య రాజ్య సమితి చార్టర్ లోని మానవ హక్కుల ప్రాధాన్యత గురించి డా ఎమ్ నరసయ్య వివరించగా, మానవ సమాజంలో స్వేచ్ఛ, సమానత్వము, న్యాయము, భావ ప్రకటన మొదలైన అంశాలను రాజనీతి శాస్త్ర అధ్యాపకులు డా. ఎన్ సుభాషిణి.వివరించారు. భౌతిక శాస్త్ర అధ్యాపకులు ఏ. కోటేశ్వరరావు మాట్లాడుతూ విధులు సక్రమంగా నిర్వర్తించినప్పుడే, హక్కులు సాధించుకోగలమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల అధ్యాపకులు కె బాలగురవయ్య మాట్లాడుతూ, విద్యార్థులు మానవ హక్కులు గురించి తెల్సుకొని, తమ భవిష్యత్ నిర్మాణంలో ముందుకు సాగాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మొదటి సంవత్సర బిఎస్సీ చదువుతున్న, కుమారి అక్షిత, దత్త శ్రీ విష్ణువు, మానవ హక్కుల గురించి మాట్లాడారు. విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు



# ప్రజా నాయకుడు

# అర్జుల జ్యోతి

# మధు సుధన్ రెడ్డి

## - తరిగొప్పులలో 'ఉంగరం' వైపు సర్వజన దృష్టి

## - అర్జుల జ్యోతి మధు సుధన్ రెడ్డి గెలుపు నల్లేరు మీద నడకే అంటున్న గ్రామస్తులు

అక్షరవిజేత, జనగామ/తరిగొప్పుల :

తరిగొప్పుల గ్రామ పంచాయితీ ఎన్నికలంటేనే సాధారణంగా హెూరాహెూరీ పోరు ఉంటుంది. కానీ, ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బరిలోకి దిగిన అర్జుల జ్యోతి మధు సుధన్ రెడ్డి పట్ల గ్రామస్తులు చూపుతున్న అపారమైన అభిమానం, మద్దతు చూస్తుంటే, ఆయన గెలుపు ప్రక్రియ 'నల్లేరుపై నడక' అని స్థానికులు బలంగా చెబుతున్నారు. కేవలం రాజకీయ నాయకుడిగా కాకుండా, ప్రజామోదం పొందిన నాయకుడిగా, గ్రామ ప్రజలకు ఆపదలో అండగా నిలిచే వ్యక్తిగా మధు సుధన్ రెడ్డి గుర్తింపు పొందారు.

**ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర**

గ్రామ రాజకీయాలను నిశితంగా పరిశీలిస్తున్న వారు సైతం... ఈసారి ఎన్నికల్లో అర్జుల జ్యోతి మధు సుధన్ రెడ్డి దంపతులకు తరిగొప్పుల ప్రజలు 'బ్రహ్మ రథం' పడుతున్నారని వ్యాఖ్యానిస్తున్నారు. దీనికి కారణం ఒక్కటే ఆయన కుటుంబ నేపథ్యం, గతంలో వారు చేసిన నిస్వార్థ సేవ. గ్రామంలో కష్టాలు వచ్చినప్పుడు, ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు, వ్యక్తిగత ఇబ్బందుల్లో ఉన్నప్పుడు మధు సుధన్ రెడ్డి ఎప్పుడూ



కులమతాలకు అతీతంగా అండగా నిలబడ్డారు. అందుకే, నేడు ప్రతి ఒక్కరూ ఆయన అభ్యర్థిత్వాన్ని తమ వ్యక్తిగత విజయంగా భావిస్తున్నారు.

**ఉంగరం గుర్తుకే మా ఓటు ఏకగ్రీవ నిర్ణయం**




గ్రామంలో ఎవరు ఏ వీధిలో ఎవరిని కదిలించినా, ఏ వర్గానికి చెందిన వారిని అడిగినా... వినిపించే మాట ఒక్కటే "అర్జుల జ్యోతి మధు సుధన్ రెడ్డి ఉంగరం గుర్తుకే మా ఓటు". ఇది కేవలం ఎన్నికల నినాదం కాదు, ప్రజల మనసుల్లో నుంచి వచ్చిన మాటే. "ఆయనను గెలిపించడం ద్వారా గ్రామాభివృద్ధికి ఆయన దంపతులు ప్రకటించిన హామీలు నెరవేరుతాయని మాకు నమ్మకం ఉంది. ఆయన మాట తప్పని వ్యక్తి" అని ఓ సీనియర్ ఓటరు స్పష్టం చేశారు.

**విజన్ ఉన్న నాయకత్వం - హామీల అమలుకు సంకల్పం**

కేవలం గెలుపు కోసం తప్పుడు వాగ్దానాలు ఇవ్వకుండా, అర్జుల జ్యోతి మధు సుధన్ రెడ్డి... వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా, తన సర్పంచ్ పదవీ కాలంలో చేపట్టబోయే అభివృద్ధి పనులను, ఇచ్చిన హామీల అమలుకు తాను రూపొందించుకున్న ప్రణాళికను బహిరంగంగా ప్రకటించారు.

**ప్రధాన హామీలు:**

- మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ, గ్రామ పరిశుభ్రత.
- యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు శిక్షణ కేంద్రాలు , ఒపెన్ జిమ్ ల ఏర్పాటు
- అభివృద్ధి పనులన్నీ ప్రజల సమక్షంలో, పూర్తి పారదర్శకతతో నిర్వహించడం.
- ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం
- జనవరి 26 లోపు జీపి భవన నిర్మాణం పూర్తి
- తరిగొప్పుల నుండి నర్సింగాపూర్, నర్సాపూర్ గ్రామాలకు బీటీ రోడ్డు
- 30 పడకలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం
- తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గా శవపేటిక ( ఫ్రీజర్ ) , వైకుంఠ రథం
- గ్రామంలో కోతుల బెడద లేకుండా ప్రతి నెల కోతులు పట్టి అడవులకు పంపడం లో భాగంగా ముందస్తుగా కోతులు పట్టడం మొదలు అయింది.
- గ్రంథాలయ భవన మరమ్మతు చేసి అందుబాటులోకి తీసుకురావడం



"నేను గెలిచిన వెంటనే, నేను ప్రకటించిన ప్రతి హామీని అమలు చేయడానికి నా వంతు ప్రయత్నం చేస్తాను. నా విజయం తరిగొప్పుల గ్రామ ప్రజల విజయం అవుతుంది" అని మధు సుధన్ రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు.సమష్టిగా నిలబడి, తమ గ్రామ నాయకుడికి బ్రహ్మరథం పడుతున్న తరిగొప్పుల ప్రజల తీరు, ఈ ఎన్నికలను కేవలం రాజకీయ పోరుగానే కాకుండా... ప్రజల హృదయ స్పందనగా మారుస్తోంది. అర్జుల జ్యోతి మధు సుధన్ రెడ్డి దంపతుల 'ఉంగరం' గుర్తు, తరిగొప్పుల గ్రామానికి సువర్ణాధ్యాయం అవుతుందనడంలో సందేహం లేదు.







# ఆదోని జిల్లా సాధనకై రిలే నిరాహార దీక్షలు

## -ప్రారంభం విద్యార్థి, యువజన, ప్రజా సంఘాల జేఏసీ

ఎమ్మిగనూరు డిసెంబర్ 10 న్యూస్ ఆదోని జిల్లా సాధనకై విద్యార్థి యువజన ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణంలో ర్యాలీ నిర్వహించి వైయస్సార్ సర్కిల్ నందు రిలే నిరాహార దీక్షలు ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా లిఆదోని జిల్లా సాధన జేఏసీ అధ్యక్షులు కమల గణేష్ , సామాజికవేత మల్లెల గ్రూప్ అధినేతఆల్ఫ్రెడ్ రాజుగారు, ఆదోని సాధన జేఏసీ నాయకులు సత్యనారాయణ రెడ్డి ,అశోక్ రెడ్డినూర్ అహ్మద్, రఘురామయ్యదీక్షా శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలియజేశారుఈ సందర్భంగా విద్యార్థి జేఏసీ నాయకులు శేఖర్ నాయుడు ఉదయ్ కో కన్వీనర్ కృష్ణ ,అఫ్రిది , రఘు, ఖాజా మాట్లాడుతూ రాయలసీమ జిల్లాలోని కర్నూల్ లోని పశ్చిమ ప్రాంతమైన ఆదోని ని జిల్లాగా ప్రకటించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందనిపశ్చిమ ప్రాంతమైన పత్తికొండ ఆలూరుఆదోని.మంత్రాలయం ఎమ్మిగనూరు నియోజకవర్గాల లో విద్యార్థులు మేధావులు ప్రజలు ప్రజాసంఘాల నాయకులు అనేక ఉద్యమాలు చేస్తున్న కూడా రాష్ట్ర ప్రభుత్వం చూసి చూడనట్లు వ్యవహరిస్తూ పశ్చిమ ప్రాంత అభివృద్ధిని అడ్డుకుంటూ పశ్చిమ ప్రాంత ప్రజలను మోసం చేస్తుందని వారు అన్నారుమరియు లిఆదోని జిల్లాగా ప్రకటిస్తే ఐదు నియోజకవర్గలకు విద్య వైద్యం సాగు త్రాగునీరు పరిశ్రమలు ప్రజలకు అందుబాటులో ఉంటాయని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదోని జిల్లాగా ఏర్పాటు చేసి పశ్చిమ ప్రాంత అభివృద్ధికి తోడ్పాటు ఇచ్చి అభివృద్ధి వైపు నడిపించాలనిఆర్డీఎస్ కుడి కాలువ, గుండ్రేవుల, వేదవతి ప్రాజెక్టులు సాగునీరు తాగునీరు అందుబాటులోకి రావాలన్నా పరిశ్రమల ఏర్పాటు యువతకు ఉపాధి పరిపాలన వికేంద్రీకరణ కై అక్షరాస్యత కలగాలని ప్రజలకు విద్యా వైద్యం పరిపూర్ణంగాఅందుబాటులోకి రావాలంటే ఆదోని జిల్లాగా ఏర్పాటు చేయాలనివారు డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో ఆదోని జిల్లా సాధన చేసి నాయకులు విష్ణు నాగరాజు ప్రజా సంఘాల నాయకులు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు ప్రసాద్, బీఎస్పీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీనారాయణ, సిపిఐ ఎంఎల్ నాయకులు సత్యన్నా ,బాలరాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు గిడ్డయ్య ఎమ్మార్పీఎస్ నవ్యాంధ్ర







నాయకులు బతుకమ్మ చార్లెస్ బి ఎస్ ఎస్ బేడ బుడగ జంగాల రాష్ట్ర కార్యదర్శి దస్తగిరి మాల మహానాడు నాయకులు నరసన్న, నరసప్పసిపిఎంఎల్ నాయకులు అనిఫ్ జయన్నమహిళా సంఘం నాయకురాలు వసుంధర దేవి, మానవ హక్కుల సంఘం దేవేంద్ర మూర్తి, అడ్వకేట్ నాయకులు తిమ్మప్ప విరుపాక్షి , వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# ఆదోని జిల్లా సాధన కోసం బంద్

## -కౌతాళంలో సంఘీభావ ర్యాలీ నిర్వహించిన మండలం నాయకులు




కౌతాళం మండల కేంద్రంలో పార్టీలకు అతీతంగా నిర్వహించిన సంఘీభావ ర్యాలీ కార్యక్రమానికి టీడీపీ, వైసీపీ, కూటమి మరియు అనేక ఇతర కమ్యూనిస్ట్ పార్టీలు పాల్గొని బంద్ కు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆదోని జిల్లా కావాలని లేదంటే ఆందోళన ఉద్రిక్తత చేస్తాం అన్నారు ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కాశీ విశ్వనాథ్, వైసీపీ నాయకులు ప్రహ్లాద ఆచారి, సర్పంచ్ పాల్ దినకర్, బీజేపీ నాయకులు విజయ్ అనేక సంఖ్యలో వైఎస్ఆర్సిపి నాయకులు, కమ్యూనిస్టు నాయకులు, కూటమి నాయకులు, మత పెద్దలు, విశ్వహిందూ పరిషత్ నాయకులు, వివిధ పాఠశాలల యాజమాన్యం మరియు విద్యార్థిని విద్యార్థులు అందరు పాల్గొని ఆదోని జిల్లా కావాలని సంఘీభావ ర్యాలీని నిర్వహించారు.

# ఈడుగానపల్లె ప్రచారంలో దూసుకుపోతున్న సర్పంచ్ అభ్యర్థి గొల్ల లక్ష్మి...



ఐజ మండలం పరిధిలోని సర్పంచులు ఎన్నికలు ప్రచారంలో దూసుకుపోతున్న సర్పంచ్ అభ్యర్థి గొల్ల లక్ష్మి. సర్పంచిగా నన్ను గెలిపిస్తే గ్రామంలో మంచినీటి సమస్య లేకుండా తీరుస్తానని డ్రైనేజీలు అలాగే సిసి రోడ్లు వేయిస్తామని మరియు ప్రతి ఇంటికి కొళాయి కలెక్షన్ ఇప్పిస్తానని అలాగే గ్రామంలో ఇప్పటివరకు ఏ సర్పంచ్ అభివృద్ధి చేయలేదు . మరియు మా గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తామని ప్రచారంలో ప్రజలకు హామీలు ఇస్తూ దూసుకుపోతున్నారు. గ్రామంలో పాఠశాల కాంపౌండ్ నిర్మిస్తామని ప్రజలకు ప్రచారంలో హామీ ఇస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఏ హామీలు ఇస్తుందో అవన్నీ మా గ్రామంలో నెరవేరుస్తానని సర్పంచ్ అభ్యర్థి లక్ష్మీ. ప్రచారంలో హామీలు ఇస్తున్నట్లు తెలుస్తుంది. మా వార్డు మెంబర్స్ తో పాటు సర్పంచ్ అభ్యర్థి అయిన నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విలేకరుల సమక్షంలో విశ్వాసం వ్యక్తం పరిచారు

# మానవహక్కుల పరిరక్షణ మన అందరి బాధ్యత....

**పారా లీగల్ వాలంటీర్ నాగమల్లేశ్వరరావు**

బాపట్ల జిల్లా రేపల్లె.. ప్రతినిధి 10 12 25 మానవ హక్కుల పరిరక్షణ బాధ్యత అందరి పైన ఉందని రేపల్లె మండల న్యాయ అధికార సంస్థ పారా లీగల్ వాలంటీర్ చెన్ను నాగమల్లేశ్వరరావు అన్నారు.. రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ ఇచ్చిన ఆదేశాల మేరకు రేపల్లె మండల న్యాయ సేవ అధికార సంస్థ ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం పట్టణంలోని శారద ఐటిఐ కళాశాల నందు అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ బడుగు వెంకటనారాయణ అధ్యక్షత వహించారు. మండల పారా లీగల్ వాలంటీ నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారం మనకు కల్పించిన ప్రాథమిక హక్కులు తెలుసుకొని వాటిని ప్రతి వ్యక్తి స్వేచ్ఛ సమానత్వం తో పాటు ఆహారం ఆరోగ్యం విద్య వంటి వాటి కూడా నోచుకోలేని వారు కొందరు ఉన్నారు అన్నారు.. ప్రపంచ శాంతి ఒప్పందాలకు అనుగుణంగా ఏర్పడిన ఐక్యరాజ్యసమితి 1948 డిసెంబర్ 10వ తేదీన అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం ప్రకటించడం జరిగిందని అప్పటినుండి ప్రతి సంవత్సరం డిసెంబర్ 10వ తేదీన దేశవ్యాప్తంగా ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని విద్యార్థులను ఉద్దేశించి ఆయన వివరించారు.. మారుతున్న కాలంతో పాటు. రాజ్యాంగ బద్ధమైన హక్కుల ముఖ్య ఉద్దేశమైన స్వేచ్ఛ సమానత్వము సౌభ్రాతత్వము

సహజ సిద్ధ గౌరవం సమాజంలో తగ్గిపోతూ ఉండటం విచారకర మన్నారు..

కులమత వర్ణ వర్గ లింగ భేదాలకు అతీతంగా ప్రజలు హక్కులు కలిగి ఉన్నారని ఈ సందర్భంగా తెలిపారు.. ప్రతి వ్యక్తి సమాజంలో బాధ్యతతో మెలగాలని మానవ హక్కులను కాపాడటం తో పాటు ఇతరుల హక్కులను కూడా గౌరవించాల్సిన బాధ్యత మనపై ఉందని ఆయన అన్నారు



కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ బడుగు వెంకట నారాయణ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరూ గౌరవించుకోవాలన్నారు అప్పుడే మానవ హక్కుల దినోత్సవానికి ఉన్న ప్రాధాన్యత మరింత పటిష్టంగా ఉంటుందన్నారు . కార్యక్రమంలో కళాశాల ప్లేస్మెంట్ అధికారి మంద్రు ప్రసాద్. పారా లీగల్ వాలంటీర్ ఆర్ శ్రీనివాసరావు ప్రిన్సిపాల్ శారద . జ్యోత్స్న. అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కోడుమూరు పట్టణంలో కోటి సంతకాల పత్రాల ఊరేగింపు



కోడుమూరు

ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేట్‌పరం చేయాలన్న మొండివైఖరిని ముఖ్యమంత్రి చంద్రబాబు వీడాలని వైఎస్ఆర్‌సీపీ నేతలు కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, డాక్టర్ ఆదిమూలపు సతీష్ సూచించారు. పేదలకు వైద్యం, వైద్య విద్యను దూరం చేసి చరిత్రహీనుడిగా మిగిలిపోవద్దని వారు హితవు పలికారు. కోడుమూరు నియోజకవర్గం లో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేయడాన్ని నిరసిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రజా ఉద్యమం కోటి సంతకాలు కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. నియోజవర్గంలో సేకరించిన 60 వేల సంతకాల పత్రాలను ఇవాళ కోడుమూరు నుంచి భారీ ప్రదర్శనగా ప్రత్యేక వాహనంలో తరలించారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు మాట్లాడుతూ..ప్రభుత్వమే దళారీగా మారిపోయి వైద్య సేవలు, వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేయడం.. విలువైన సంపదను ప్రైవేట్ వ్యక్తులకు దోచిపెడుతుండటం దుర్మార్గమన్నారు. అన్ని సదుపాయాలు, అనుమతులతో సిద్ధంగా ఉన్న ప్రభుత్వ కొత్త మెడికల్ కాలేజీలను సంతలో సరుకులు, పప్పు బెల్లాల మాదిరిగా చంద్రబాబు సర్కారు తెగనమ్మడం సరికాదన్నారు. కూటమి ప్రభుత్వ కక్షపూరిత విధానాలను తీవ్రంగా నిరసిస్తూ వైఎస్ఆర్‌షీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు కోడుమూరు నియోజకవర్గంలో ప్రజలు స్వచ్ఛందంగా కోటి సంతకాల సేకరణలో పాల్గొని తమ మద్దతు తెలిపారని చెప్పారు. అన్ని మండలాలు, పంచాయతీల్లో కోటి సంతకాల సేకరణ చేపట్టామని, ఈ ప్రజా ఉద్యమంలో విద్యార్థులు, యువత, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని మెడికల్ కాలేజీలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడాన్ని నిరసిస్తూ సంతకాలు చేశారని తెలిపారు. ఇది తమ బిడ్డల ఉజ్వల భవిష్యత్తు, ప్రభుత్వ వైద్య రంగాన్ని పరిరక్షించుకునేందుకు తలపెట్టిన ప్రజా ఉద్యమంగా వారు అభివర్ణించారు. అక్టోబరు 10న ప్రారంభమైన కోటి సంతకాల సేకరణ గత రెండు నెలలుగా రచ్చబండ కార్యక్రమం ద్వారా ఉధృతంగా సాగిందని పేర్కొన్నారు. ఈ నెల 15 నాటికి జిల్లా కేంద్రాల నుంచి తాడేపల్లిలోని వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయానికి కోటి సంతకాలను ర్యాలీగా తరలించనున్నామని, ఈ నెల 17న పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి, పార్టీ పెద్దలు ఈ కోటి సంతకాలను గవర్నర్‌కు అందిస్తారని చెప్పారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పార్టీ శ్రేణులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు, కర్నూలు నియోజకవర్గ అబ్జవర్ కర్ర హర్షవర్ధన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్, జడ్పిటిసి, ఎంపీపీ, మండల కన్వీనర్లు, సర్పంచులు, కౌన్సిలర్లు, ఎంపిటిసిలు, వార్డు మెంబెర్స్, జిల్లా నాయకులు, నియోజవర్గ నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్. విద్యార్థులకు వ్యాయామ దుస్తులు బహూకరణ

రేపల్లె..

ఏపీటీఎఫ్,వాకర్స్ క్లబ్ రేపల్లె వారి సంయుక్త సౌజన్యంతో ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ రేపల్లె విద్యార్థులకు వ్యాయామ దుస్తుల బహూకరణ కార్యక్రమం ఏబిఆర్ డిగ్రీ కాలేజ్ గ్రౌండ్స్ లో ఉన్న వ్యాయామశాల నందు బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏపీటీఎఫ్ బాపట్ల జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి పి.డి సోషలిజం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద పిల్లలకు దుస్తులు పంపిణీ చేయడం సామాజిక స్ఫూర్తిలో భాగమని, సమాజ సహకారం లేకుండా ఎవరూ అభ్యుదయ మార్గంలో నడవలేరని,భావి భారత పౌరులను ఉన్నతంగా తీర్చిదిద్దుటలో ఏపీటీఎఫ్ వాకర్స్ క్లబ్ సహకారం అభినందనీయమని అన్నారు. పిల్లలకు విశిష్టమైన వ్యాయామశిక్షణ అందిస్తున్న ఫిజికల్ డైరెక్టర్ లక్ష్మీనరసింహను అభినందించారు.ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ వాకర్స్ క్లబ్ చాలా కాలంగా పనిచేస్తుందని ఈ కార్యక్రమం వల్ల వాకర్స్ క్లబ్ కూడా మరింత చురుకైన పాత్ర పోషించే అవకాశం లభించిందని, ఏపీటీఎఫ్ తీసుకున్న ఈ కార్యక్రమం పట్ల నాయకులను అభినందించారు. ఈ ఆట స్థలంలో పూర్వమే అనేక మొక్కలను కూడా వాకస్ క్లబ్ నాటిందని అవి ఈనాడు పెరిగి పెద్దవై నీడనిస్తున్నాయని తెలియజేస్తూ పిల్లలకు బలవర్ధక పోషకాహారం తీసుకోవాలని ఆరోగ్య నియమాలు పాటించాలని, మంచి విద్యను పొందాలని కోరారు. కోరగానే పిల్లల అవసరాలు తీరుస్తున్న ఏపీటీఎఫ్ నాయకులకు, వాకర్స్ క్లబ్ కు ఫిజికల్ డైరెక్టర్ లక్ష్మీనరసింహ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రేపల్లె కార్యాలయం మేనేజర్ ఎం. హరిప్రసాద్, పెన్షనర్ల సంఘం నాయకులు జొన్నలగడ్డ సుబ్బారావు,వైస్ ప్రిన్సిపల్



జయకుమార్, రాష్ట్ర కౌన్సిలర్ తేలప్రోలు శ్రీనివాసరావు, వై సురేష్, దోవా రవి, జిపిఎస్వి ప్రసాద రావు, మంచాల శరశ్చంద్ర, వెంకట్రావు, కొక్కిలిగడ్డ నరేష్,నాయుడు నాగమల్లేశ్వరరావు,వెంకట రమణ,వాకా రాధాకృష్ణమూర్తి తదితర దాతలు వాకర్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# విశాఖపట్నంలో జరిగే సిఐటియు అఖిలభారత 18వ మహాసభలు జయప్రదం చేయండి ...

రేపల్లె..

కార్మికసమస్యలు పరిష్కారం లక్ష్యంగా,ఆంధ్రరాష్ట్రంలో విశాఖపట్నంలో జరిగే సీఐటీయూ అఖిలభారత 18వ మహాసభలు జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.మజుందార్ పిలుపులి సిఐటియు జిల్లా మహాసభలు రేపల్లెలో విజయవంతం అయిన సందర్భంగా సిఐటియు రేపల్లె కార్యాలయంలో సిఐటియు నాయకులు,ముఖ్యనేతలు ఆత్మీయ సమావేశంలో ముందుగా ఉద్యమగీతాలు ఆలపించి అనంతరం సభకు ప్రాతినిధ్యం వహించిన రేపల్లె నాయకులకు అభినందనలు తెలిపారు. సీఐటీయూ రేపల్లె పట్టణ కన్వీనర్,అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కే.ఝాన్సీ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి సిహెచ్. మజుందార్ మాట్లాడుతూ సెప్టెంబర్ నెలలో రెండు రోజులు పాటు రేపల్లెలో జరిగిన సిఐటియు బాపట్ల జిల్లామహాసభలు సిఐటియు ఉద్యమానికి నాంది,రేపల్లె కమిటీ జయప్రదంగా నిర్వహించారన్నారు,రాబోయే కాలంలో కార్మికహక్కులు కాపాడబడాలన్న కనీసవేతనాలు అమలు, కార్మికచట్టాలు అమలు కోసం కార్మికవర్గం హక్కులు రక్షించుకోవాలన్న ఐక్య ఉద్యమాలు నిర్వహించడమే ఏకైక మార్గమని అన్నారు, ఈ నేపథ్యంలో ఆంధ్ర రాష్ట్రంలో 13 గంటల పని విధానం కార్మిక వ్యతిరేక విధానాలు పై భవిష్యత్తులో పోరాటాలు నిర్వహించడం కోసం విశాఖపట్నంలో 2025 డిసెంబర్ 31 మరియు 2026 జనవరి 1,2,3,4 జరిగే 18వ అఖిలభారత సిఐటియు మహాసభలు జయప్రదం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు,సిఐటియు బాపట్ల జిల్లా ట్రెజరర్ సిహెచ్.మణిలాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో శ్రామిక మహిళల వేతనాలు పెంపుదలు చేయాలని,అసంఘటిత రంగంలో ముఠా,ఆటో,భవననిర్మాణ తదితర రంగాల కార్మికులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,కనీసం ప్రమాదాల్లో చనిపోతే బీమా అమలు కాని పరిస్థితిని గొప్పలు చెప్పుకున్న ప్రభుత్వాలు భవన నిర్మాణ సంక్షేమ పునరుద్ధించాలని అన్నారు, ఈ ఆత్మీయ సమావేశంలో సిఐటియు రంగాలు అంగన్వాడి, ముఠా,ఆటో,రైస్మిల్,ఆర్టీసీ, హైర్ బస్,మున్సిపల్ విద్యుత్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ నుండి జె ధర్మరాజు, డి ప్రభాకార్, బి.సురేష్, యు రామకృష్ణ ప్రసాద్, ఎం వెంకటేశ్వరరావు,చెన్ను.వీరలక్ష్మి,ఎన్. కృష్ణకుమారి,టి.నిర్మలజ్యోతి,ఇతర ప్రజాసంఘాల నుండి కే.రమేష్, బి.అగస్టిన్, ఎస్ కే.షకీరా,నాంచారమ్మ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కోటి సంతకాల సేకరణ ముగింపు కార్యక్రమం

## -వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వరికూటి అశోక్ బాబు.

బాపట్ల జిల్లా ఇన్చార్జి
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం వేమూరు నియోజకవర్గం భట్టిప్రోలు మండలం అద్దేపల్లి గ్రామంలో వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఫ్లెక్సీలతో ఏర్పాటు చేసిన 17 మెడికల్ కాలేజీల నమూనాలను చూపిస్తూ రాష్ట్రంలో ఎన్ని మెడికల్ కాలేజీలు పూర్తి అయినవో ప్రజలకు అర్థం అయ్యేలా అశోక్ బాబు వివరించారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ చుండూరు మండల పరిధిలో 15758 మంది సంతకాలు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా కొల్లూరు 12737, భట్టిప్రోలు 11184, అమృతలూరు 12058,వేమూరు మండలంలో 10246 మంది సంతకాలు చేయడం జరిగిందని, నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో మొత్తం 62 వేల 037 మంది సంతకాలు చేశారని అశోక్ బాబు తెలిపారు.కూటమి ప్రభుత్వ నాయకులకు రాష్ట్రంలో పూర్తి కాబడిన మెడికల్ కాలేజీలు వారి కళ్ళకు కనబడడం లేదని కనిపించని వారు దివ్యాంగుల పెన్షన్ కు అర్హులుగ అవుతారని ఎద్దేవా చేశారు.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రైతులను,విద్య,వైద్యరంగాలను నిర్వీర్యం చేసిందని,దాని వలన పేద ప్రజలకు సరైన విద్యా,వైద్యం అందటం లేదని అశోక్ బాబు అన్నారు.తొలుత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు అశోక్ బాబు పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు.

అనంతరం వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు,



అభిమానులతో కలిసి సంతకాలతో సేకరించిన 62 వేల పైచిలుకు కోటి సంతకాల పాంప్లెట్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వైఎస్ఆర్సిపి మెడికల్ కాలేజీల శకటంలో బాపట్ల పట్టణంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో అందజేసేందుకు పలువురు నాయకులు కార్యకర్తలు కలిసి అశోక్ బాబు బాపట్ల వెళ్లారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్క్రబ్ టైఫస్ వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి.....

## - నందులపేట పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ వేముల ప్రియాంక

తెనాలి జిల్లా ఇంచార్జ్.. ప్రతినిధి.. 10 12 25 కీటక జనిత వ్యాధి అయిన స్క్రబ్ టైఫస్ వ్యాధిపట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని నందులుపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ వేముల ప్రియాంక పేర్కొన్నారు. స్థానిక పాత ప్రభుత్వ వైద్యశాలలో గల పట్టణ ఆరోగ్య కేంద్రం నందు బుధవారం ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, మలేరియా, ఫైలేరియా సిబ్బంది తో సమావేశం ఏర్పాటు చేశారు. స్క్రబ్ టైఫస్ వ్యాధి లక్షణాలు, ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ వేముల ప్రియాంక మాట్లాడుతూ స్క్రబ్ టైఫస్ వ్యాధి చిన్న చిన్న పురుగులు నల్లులు, ఒక రకమైన పురుగులు కుట్టడం వలన ఈ వ్యాధి వస్తుందని అన్నారు.

ఇది ఓరియంటియా సుత్సుగాముషి అనేటటువంటి పరాన్నజీవి వలన వ్యాప్తి చెందుతుందని అన్నారు .ఈ వ్యాధి ఎక్కువగా పొలాలు అడవులు గ్రామాలలో ఉండే గడ్డిచేలు వంటి సమీప ప్రాంతాలలో నివసించే వారికి వచ్చే అవకాశం ఉందని అన్నారు .ఒక నల్ల పుండు ఏర్పడుతుందని దీనిని ఎస్కార్ అని పిలుస్తారని చెప్పారు. ఈ పురుగు కరిచినప్పుడు శరీరంపై దద్దుర్లు రావడం, జ్వరం దగ్గు తలనొప్పి కండరాల వాపు వంటి లక్షణాలు కనిపిస్తాయని అన్నారు సరైన సమయంలో చికిత్స అందిస్తే పూర్తిగా నయం చేయవచ్చని తెలిపారు. చికిత్స ఆలస్యం చేస్తే గుండె , మెదడు, ఊపిరితిత్తులు, కిడ్నీలు, రక్తప్రసరణ పై ప్రభావం చూపుతుందని అన్నారు. స్క్రబ్ టైఫస్ వ్యాధి నిర్ధారణకు గుంటూరు జిల్లా వైద్యశాలలో రక్తపరీక్షలు చేయడం ద్వారా నిర్ధారించబడుతుందని తెలిపారు . స్క్రబ్ టైఫస్ వ్యాధి నివారణకు అన్ని ఆరోగ్య కేంద్రాలలో మందులు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఈ పురుగు కరిచిన రోజు నుండి లక్షణాలు తెలియడానికి 6 నుండి 21 రోజులు సమయం పడుతుందని, అందువలన ప్రజలు అప్రమత్తంగా ఉండి సకాలంలో చికిత్స చేయించుకోవాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం తో పాటు శరీరాన్ని పూర్తిగా కప్పుకునే విధంగా దుస్తులు ధరించాలని తద్వారా వ్యాధికి దూరంగా ఉండవచ్చని ఆమె సూచించారు. ఆరోగ్య సిబ్బంది ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు క్షేత్రస్థాయిలో ఇంటింటికి తిరిగి వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించి, ఎవరికైనా స్క్రబ్ టైఫస్ వ్యాధి లక్షణాలు కనిపించినట్లయితే వారు సకాలంలో చికిత్స చేయించుకునే విధంగా చూడాలని కోరారు.



కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్లు శ్రీకంఠ ఉమాకాంత్ , వంగల పున్నారెడ్డి, ఆరోగ్య విస్తరణాధికారి
అందెబాలచంద్రమౌళి , ఫైలేరియా ఎస్ హెచ్ఐ గుద్దంటి రవికుమార్ ,హెల్త్ సూపర్వైజర్లు దీపాల శ్రీనివాసరావు , బందారు మల్లేశ్వరరావు, హెల్త్ విజిటర్ పుష్పలత ,హెల్త్ అసిస్టెంట్ దీపాల శ్రీనివాసరావు , ఆలా వేణుగోపాలరావు,సంకాశరత్ బాబు ఆశా వర్కర్లు, మలేరియా, ఫైలేరియా సిబ్బంది ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గుర్రపు డెక్క తో వ్యర్థ పదార్థాలతో దట్టంగా నిండిపోయిన బండి చెరువు

## - వ్యర్థాలు తొలగించాలని ప్రజలు వినతి..

బాపట్ల జిల్లా రేపల్లె
పురపాలక సంఘ పరిధిలో వివిధ వార్డుల్లో గల చెరువులు ఆక్రమణలకు గురవుతున్నాయి. ఎన్నో సంవత్సరాలుగా చెరువులు ప్రజలకు అందుబాటులో ఉంటున్నాయి అలాంటి చెరువులను కొంతమంది కబ్జాదారులు ఆక్రమించుకొని యదేచ్ఛగా రియల్ ఎస్టేట్ వ్యాపారం గత ప్రభుత్వంలో చలామణిగా బినామీ పేర్లతో అమ్ముకుని పెత్తనం సాగించారు దీంతో నాలుగో వార్డ్ లోని బండి చెరువు. 15వ వార్డులోని నక్క వాని చెరువు.. ఒకటో వార్డులోని ఎస్టీ కాలనీ చెరువులు ఆక్రమణలతో రూపురేఖలే మారిపోయాయి చెరువులు చుట్టూ గృహాలు నిర్మించుకొని నివాసాలు ఉంటున్నారు ఒకటో వార్డులోని చెరువు పక్కన పెంటపోగు లు గుట్టలు గుట్టలుగా పోసి చెరువులను కలుషితం చేస్తున్నారు నక్క వాని చెరువు పూర్తిగా ఆక్రమణకు గురి అవ్వడంతో ఆ ప్రదేశంలో మునిసిపల్ షిరిడి సాయి హై స్కూల్ కొంతమేరకు భవనాలను నిర్మించి విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తున్నారు... చెరువులను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ఇటీవల నిధులు విడుదల చేసినప్పటికీ అవి నేటి వరకు కార్యాచరణకు నోచుకోలేదు.. ప్రభుత్వ అధికారులు కూడా చెరువుల అభివృద్ధిపై శీత కన్ను గా వ్యవహరిస్తూ ఉండడంతో ఆక్రమణదారులు కూడా అధికారులు పట్టించుకోవట్లేదు అనే ఉద్దేశంతో తమ ఇష్టానుసారంగా చెరువుల స్థలాన్ని ఆక్రమించుకొని గృహాలు నిర్మించుకొని నివసిస్తున్నారు.. ఇటీవల కొంతమంది చెరువులు ఆక్రమణ స్థలాలను అమ్మి ఇల్లు నిర్మించుకున్న సందర్భాలు అనేకం ఉన్నాయి..



ఆక్రమణలకు పోగా మిగిలిన చెరువు స్థలం దట్టమైన పిచ్చి మొక్కలు ముళ్ళ చెట్లు గుర్రపు డెక్క అల్లుకొని ఉన్నాయి.. వీటిని తొలగించే చర్యలు మున్సిపల్ అధికారులు చేపట్టకపోవడం శోచనీయం... చెరువుల ఆక్రములకు గురికాకుండా మునిసిపల్ అధికారులు చెరువులు చుట్టూ కంచె ఏర్పాటు చేసి వాటిని అభివృద్ధి పరచాలని ప్రజలు కోరుతున్నారు

# కూటమి ప్రభుత్వానికి కూలిపోయే రోజులు దగ్గర పడ్డాయి

## -పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ గారు హెచ్చరిక....

పత్తికొండ
పత్తికొండ:పేద ప్రజల అభిమతానికి వ్యతిరేకంగా పనులు చేసుకుంటూ పోతే పుట్టగతులు లేకుండా పోతారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సేకరించిన 62,000 ప్రతులను జిల్లా కేంద్రానికి తీసుకువెళ్లే వాహనానికి నియోజకవర్గ వైఎస్ఆర్ పార్టీ నాయకులతో కలిసి జెండా ఊపి మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ గారు సాగనంపారు.

కోటి సంతకాల ప్రతులను మోటార్ సైకిల్ ర్యాలీతో పట్టణంలోని ప్రధాన రహదారి మీదుగా వైఎస్ఆర్ పార్టీ శ్రేణులు తీసుకువెళ్లారు. పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని చంద్రబాబు తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కేవలం 5000 కోట్లు ఖర్చు పెడితే ప్రభుత్వమే మెడికల్ కాలేజీ లను దానికి అనుబంధంగా ఆసుపత్రులను నిర్వహించే వీలుపడుతుందని తెలియజేశారు.

దేశంలో ఏ ముఖ్యమంత్రి తీసుకురాని విధంగా 17 మెడికల్ కాలేజీ లను వైసీపీ ప్రభుత్వంలో జగనన్న తీసుకువచ్చారని చెప్పారు.

కోటి సంతకాల కార్యక్రమం పూర్తయిన తర్వాత గవర్నర్ ను కలిసి పేద ప్రజల అభిప్రాయాలను




వివరిస్తామని చెప్పారు. అప్పటికి కూడా చంద్రబాబు తీరు మార్చుకోకపోతే పేద ప్రజలతో కలిసి ఉద్యమాన్ని మరింత ఉదృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ గారు,రాష్ట్ర కమిటీ నాయకులు,పత్తికొండ, మద్దికెర,తుగ్గలి మండలాల కన్వీనర్లు,జడ్పీటీసీ లు,ఎంపీపీలు,జిల్లా కమిటీ నాయకులు,పత్తికొండ నియోజకవర్గం అనుబంధ సంఘాల అధ్యక్షులు, మండల నాయకులు, మైనారిటీ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిఐటియు అఖిలభారత 18వ మహాసభలను జయప్రదం చేయండి.

## -సిఐటియు మండల కార్యదర్శి ఎం.రవిచంద్ర....

పత్తికొండ
పత్తికొండ:ఆల్ ఇండియా 18వ సిఐటియు మహాసభలను జయప్రదం చేయాలని బుధవారం పత్తికొండ పట్టణంలోని ఆదోని రోడ్డులో ఉన్న సిఐటియు ఆటో అడ్డా దగ్గర ఆల్ ఇండియా మహాసభల పోస్టర్ను ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శేఖర్, ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన సిఐటియు మండల కార్యదర్శి ఎం. రవిచంద్ర, మాట్లాడుతూ అఖిలభారత 18వ సిఐటియు మహాసభలను జయప్రదం చేయాలని ఆటో కార్మికులు ఆల్ ఇండియా మహాసభలకు తరలి రావాలని



దేశవ్యాప్తంగా విశాఖపట్నంలో ఈనెల 31 నుండి జనవరి 4 వరకు జరిగే ఆలిండియా మహాసభల్లో కార్మికుల పట్ల ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరును కార్మిక వ్యతిరేక విధానాలకు ఆజ్యం పోస్తున్న ప్రభుత్వ విధానాలను ప్రశ్నించడం జరుగుతుందని ఈ మహాసభలకు సిపిఎం పార్టీ కేరళ ముఖ్యమంత్రి పినరై విజయన్, హాజరవుతారని దేశంలోని సిపిఎం పార్టీ సిఐటియు నాయకులు అతిరథ మేధావులు పార్టీ సానుభూతిపరులు సిఐటియు సానుభూతిపరులు ఎందరో మహానుభావులు లక్షలాదిమంది సిఐటియు కార్మికులు పాల్గొనడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాష రాతన ఆటో అడ్డ యూనియన్ నాయకులు మాబు ఆదోని అడ్డా ఆటో వర్కర్స్ కార్మికులు పెండేకల్ ముక్కల్లా మారెళ్ళ ఆటో అడ్డా జై గిరి, చందోలి ఆటో అడ్డా వర్కర్ యూనియన్ నాయకులు కాశి తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచంలోని అన్ని ధర్మాలలో హిందూ ధర్మం శ్రేష్టమైనది..

## - జిల్లా దేవాలయ ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ :

బాపట్ల జిల్లా రేపల్లె.. - సమరసత సేవా ఫౌండేషన్ భట్టిప్రోలు మండలం ఐలవరం రామలింగేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో ధర్మ రక్షా దినోత్సవం జరిగింది. ఈనెల10వ తేదీ నుండి 20వ తేదీ వరకు జరుగుతున్న ధర్మ రక్షా దినోత్సవం భాగంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోని అన్ని ధర్మాలలో హిందూ ధర్మం శ్రేష్టమైనది అని అలాంటి ధర్మాన్ని. హిందువుల లో కుల భేదాలు లేకుండా ఐక్యత సాధిస్తూ హిందూ ధర్మ క్షణ కోసం కృషి చేయాలని తెలియజేశారు.స్వామి లక్ష్మణానంద హిందూ ధర్మ రక్షణ కోసం అన్య మతస్తుల చేతిలో హతమయ్యారని







చెప్పారు వారు చేసిన కృషిని గుర్తు చేసుకుంటూ అందరూ స్ఫూర్తి పొందాలన్నారు ఈ కార్యక్రమం లో సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు సబ్ డివిజన్ ధర్మ ప్రచారక్ చింతల మురళీకృష్ణ మండల సహక కన్వీనర్ వామనపల్లి కోటేశ్వరరావు రామిశెట్టి సత్యమోహన్రావు తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన కర్నూలు జిల్లా ఎస్సీ సెల్ వెంకటేశ్వర్లు గారిని పరామర్శించిన పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ....

పత్తికొండ
పత్తికొండ:రోడ్డు ప్రమాదంలో గాయపడి కర్నూలు కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కర్నూలు జిల్లా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మద్దికేర వెంకటేశ్వర్ల గారిని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ గారు పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.



వారి త్వరితగతిన ఆరోగ్య కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, మెరుగైన వైద్యం అందించాలంటూ ఆసుపత్రి డాక్టర్లను కోరారు.

# హైస్కూల్ ముందు స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలి

ఆస్పరి
మండల కేంద్రమైన ఆస్పరిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు స్పీడ్ బ్రేకర్ ని ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షలు కార్యదర్శిలు తరుణ్, విష్ణు మాట్లాడుతూ ఆస్పరి హై స్కూల్ ముందు ఆదోని టు గుత్తి మెయిన్ రోడ్డు ఉన్నది కావున విద్యర్తులు మధ్యాహ్నా భోజన టైమ్ లో బయటకు వస్తు వెళు తుంటారు. అలాగే స్కూల్ టైమ్ అయక ఇంటికి వెళ్ళడానికి రోడ్ రోడ్డు దాటి వెళ్లాల్సిన పరిస్థితి ఉందన్నారు.పాఠశాలకు 800 పైగా విద్యార్థులు ఉన్నారు. విద్యార్థులు రోడ్డు దాటే సమయంలో ప్రమాదం జరిగే అవకాశం ఉంది కావున కావున కావున ఆర్ అండ్ బి, మండల అధికారులు స్పందించి స్పీడ్ బ్రేకర్ వేయాలని విద్యార్థులను ఎస్ఎఫ్ఐ నాయకులు కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు సోమనాథ్,సోమశేఖర్,రవి తదితరులు పాల్గొన్నారు.

